# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






సంపుటి:01 | సంచిక:24 | ఆదివారం | డిసెంబర్ 01, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


గమక నమకాలు రాకపోయినా..
గాన గంధర్వుడు..
గాన సామ్రాట్....లలిత కళా సామ్రాట్ బిరుదులు..

# ఆ పాటే పంచామృతమట..

ఆవేమైనా మెడలో వేసుకునే ఆభరణాలు కాదుగా..
ఆభరణాలు అంగడిలో దొరుకుతాయి..
అవార్డులు ఆలాపనలు బట్టి వస్తాయి..



-సంగీతమనేది ఒక శాస్త్రం..
-చదివితే నేర్చుకుంటే వస్తుంది..
-ఏ గానమైన నా గానమే నిజమంటుంటే..
-నవ్విపోతారు గా నాట్యరంగం..
-కాండ్రించి ఉమ్మేస్తుంది గా కళారంగం..
-ఇలాంటి వారికోసమేనా ఆ మహనీయులు అంత కష్ట పడ్డది..
-కాసులు అవసరమే...కానీ కళామాతల్లి ని చూడాలి గా..
-కళామాతల్లి పై కరుణలేక పోయినా పర్వలేదు..కన్నీరు రాల్చితే ఎలా..
-పరిహాసానికి పదనిసలు ఉండవు గా..
-పాటంటే ప్రాణం ఉండొచ్చు ..ఆ పాట ప్రాణం తీస్తుంటే..
-ఆనాడు ఆ పాట పాడిన వారు చూస్తే పరిస్థితి ఏమిటీ..
-పాటల ప్రపంచంలో పూలు నింపకపోయినా పర్వాలేదు..
-పాటల మాటున పుస్తులు తీసేలా ఉంటే..
-ఫక్కున నవ్వదా ప్రేక్షక లోకం...

(కృష్ణ సింధు ,ప్రజాభూమి కల్చరల్ ప్రతినిధి)

"అ...అ....అ...నా పాట పంచామృతం నా గానాన గీర్వాణి స్నానాలు సాగించవల్లకి మీటగ పల్లవపాణిఅంగుళి చేయనా పల్లవినిశారద స్వరముల సంచారానికి. చరణములందించ నానా పాట పంచా మృతం గళము కొలను కాగా ప్రతి పాట పద్మమేగాపదము వెల్లివిరిసి రాదావిధిసతి పాదపీఠి కాగాశృతిల యలు మంగళహారతులైస్వరసరళి స్వాగత గీతికలైప్రతిక్షణం సుమార్చనంసరస్వతీ సమర్పణంగగనము గెలువగ గమకగ తులు సాగపశువుల శిశువుల ఫణుల శిరసులూగనా పాట పంచామృతం" అని సిరివెన్నెల సీతారామశాస్త్రీ రచిస్తే శ్రీపండితారాధ్య బాలసు బ్రహ్మణ్యం తన అమూల్య మైన గానంతో ఆలపిం చారు. ఈ పాటలో ఎంత అర్థం ఉం దొ తెలుసుకుంటే సంగీత ప్రియులు ఎంతో కుతుహలంగా ఉంటుంది.

మిగతా 2లో



# రాజుగారి పాలెంలో రాసలీలమేమిటో...

-గన్నవరం లో ఉంగరాల గోలేమిటో...
-ప్రాణం బాగోలేదంటే పాములు వస్తాయా...
-అర్ధరాత్రి పూజల్లో ఏమి కనిపిస్తుంది..
-రామన్నపాలెం లో రాక్షస క్రీడలేమిటో..
-ఆ గెస్ట్ హౌస్ లో ఏం జరుగుతోంది..
-ఆ గెస్ట్ హౌస్ లో అయితేనే స్వరాలు పలుకుతాయ..
-రాజుగారి పాలెం గెస్ట్ హౌస్ లో వినిపించేది స్వరాల..సరదాల గోల..
-పలికించేది ఎవడు...పులకించేది ఎవడు..
-నాడు కూసింది ఏమిటీ...నేడు చేతులు వేసేది ...?
-ఆశీర్వాదం అంటే ఏమిటో మరి...?
-ఆశీర్వాదం ఎవరు ఎక్కడ ఇవ్వాలి..
-ఇతగాడు అమ్మవారి ఉపాసకు డంటా..
-అమ్మవారి ఉపాసకుడైతే ఈ ఆ పనులేల..
-నచ్చలేదంటూ నకిలీ కథలు...నచ్చిం దంటూ కపట వేషాలు..
-నచ్చడం నచ్చకపోవడం అంతా నటనే..
-ఎందుకింత ఉసరవెల్లి రంగులు... రంగు రాళ్లు వేసుకున్నంత మాత్రాన రంగులు మారిస్తే.. ఇంకెంత మందిని ముంచాలో మరి.. ఈ మాయ ప్రపంచంలో ఇంకెన్ని మాయలు చూడాలో ఏమిటీ మాయలోడి ముష్టి వేషాలు...

వచ్చే సంచికలో ..
మీ ప్రజాభూమి లో...

# పెన్షన్ల పంపిణీలో పైసా అవినీతి ఉన్నా ఒప్పుకోను

## అనంతపురం జిల్లా నేమకల్లు గ్రామంలో చంద్రబాబు పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,అనంతపురం:- ఒక రోజు ముందుగానే సామాజిక పెన్షన్లు అందజేశారు. డిసెంబరు 1వ తేదీ ఆదివారం రావడంతో, నవంబరు 30వ తేదీనే ఇంటింటికీ తిరిగి పెన్షన్లు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లా నేమకల్లులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారు.

మిగతా 2లో






## రాష్ట్రంలో లోకల్ ఎమ్మెల్యే ట్యాక్స్ అమలు

2

మాజీ మంత్రి అంబటి



## కేజ్రీవాల్‌పై దాడికి యత్నం

2

## బంగ్లాదేశ్‌లో హిందువుల మీద దాడులపై తీవ్రంగా స్పందించిన ఆరెస్సెస్

2

ప్రకటన విడుదల చేసిన ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి

## ఘోర రోడ్డు ప్రమాదాలు

- భోగాపురం రోడ్డు ప్రమాదంలో నలుగురు, కృష్ణా జిల్లా ప్రమాదంలో ముగ్గురు మృతి

2

## తీరాన్ని తాకిన 'ఫెయింజల్' తుపాను... ఏపీలో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు

2






అమృత మూర్తి , స్నేహశీలి , మధుర యువ గాయనీ మణి

కీ॥శే॥ శ్రీమతి బి.పావని (జెస్సీ) గారు

ది.20.11.24 న రోడ్డు ప్రమాదంలో అకాలమరణం పొందినందున ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, విజయవాడ నగర కళా సంస్థలు, గాయనీ గాయకులు, వాయిద్య కళాకారులు ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ - ప్రముఖ గాయనీ గాయకులచే తెలుగు - హిందీ పాటలుతో సమర్పించు

"స్వర నీరాజనం" సంగీత విభావరి

తేది. 02-12-2024 సోమవారం సా॥ 5:30 గం॥లకు

వేదిక : శ్రీ కౌతాపూర్ణానందం కళావేదిక, గాంధీనగర్, విజయవాడ

ఆర్కెస్ట్రా : కీబోర్డ్స్ : కె. రవిబాబు, తబల : చిట్టిబాబు, విజయ్ పాల్, వాసు

ప్యాడ్స్ : సి.హెచ్. ప్రవీణ్, గిటార్ : హంటింగ్ ప్రసాద్

తుంబా, కాంగో, టేపు : సింగంపల్లి వెంకటరమణ, జాజ్ : జి. కొండయ్య

సౌండ్ సిస్టమ్ : కె. నరేష్ - దేవా సౌండ్స్



ప్రజాభూమి

## కేజ్రీవాల్‌పై దాడికి యత్నం

న్యూఢిల్లీ:ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై దాడి జరిగింది. శనివారం కైలాష్ ప్రాంతంలో జరిగిన పాదయాత్రలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సమయంలో అనూహ్యంగా పాదయాత్రలోకి ప్రవేశించిన ఓ యువకుడు కేజ్రీవాల్‌పై దాడికి యత్నించాడు. తన వద్ద ఉన్న బాటిల్లోని ద్రావణాన్ని కేజ్రీవాల్‌పై పోసేందుకు ప్రయత్నించాడు.అప్రమత్తమైన పోలీసులు అతడిని అడ్డుకోవడంతో అరవింద్ కేజ్రీవాల్ ఆ దాడి నుంచి తప్పించుకున్నారు. అక్కడే ఉన్న కార్యకర్తలు యువకుడిని పట్టుకుని చితకబాదారు. అతడి వద్ద ఉన్న బాటిల్‌ను పరిశీలించగా అందులో స్పిరిట్ ఉన్నట్లు తేలిందని ఆప్ నేతలు చెబుతున్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆప్, బీజేపీ నేతల మధ్య మాటలయుద్ధం కొనసాగుతోంది.

# ఆ పాటే పంచామృతమట..

మొదటిపేజీ తరువాయి

ఇంతటి అర్థవంతమైన సంగీతాన్ని సరిగా పాడటం కాదు ఉచ్చారణ కూడా చేయలేని ఓ పనికిమాలిన వాడు తన పాటే పంచామృతం అని పది రూపాయలు వేదజల్లి పాటలు పాడుతుంటే పదనిసలు తెలియక పోయినా శ్రీ పండితారాధ్య బాలసుబ్రహ్మణ్యం బిరుదులను తగిలించుకుని చెలామణి అవుతుంటే ఈ సంగీత ప్రపంచం ముగబోతుంది. గమక నమకాలతో సాగితే గగనం కూడా గెలవక పోతుందా అని ఆ పాటలోనే అర్థముంటే ఈ గాన గంధర్వుడు గగగా నిసని సదనిపస అనేవి కూడా రాకుంటే పాటల మాంత్రికుడు ,గాన సామ్రాట్ లలిత కళా సామ్రాట్ అని చెలామణి అవుతుంటే సచ్చిపోతుంది సంగీత ప్రపంచం. అపారమైన సంపద ఉందని ఆభరణాలు వేసుకున్నంత సులువుగా సంగీతం లో అపర బ్రహ్మలు గా ఉన్నవారి బిరుదులు తగిలించుకుని ఉరేగుతాను అంటే ఊరికే చూస్తూ ఉండదు గా ఈ సంగీత ప్రపంచం.సంగీతమనేది సంతలో సరుకు కాదుగా...అది ఒక శాస్త్ర పరిజ్ఞానం కలిగి శృతి లయల సంగమముతో గమక నమకాల కుడికతో కూడుకున్నది. ఏ గానం అయినా నా గానం అంటూ పైత్యం తో పాడుతుంటే పాటలు విని పరవశించి పోవాల్సిన పాటక లోకం పారిపోదామ అన్న తీరుకు చెరుకునే పరిస్థితి ఏర్పడిందని చర్చించుకుంటున్నారు.కళామాతల్లి మీద ఉన్న అభిమానం చంపుకోలేక కొంతమంది కాసుల కోసం కక్కుర్తి పడి కొన్ని కార్యక్రమాలు చేస్తుంటే అడిగి మరీ అర్థించి ఆపార మధురమైన సంగీతాన్ని అప్రతిష్ట పాలు చేస్తుంటే అసహ్యహించు కొంటోంది అభిమాన కళారంగం. కారులో షికారు కు వెళ్దామా అన్న అతి సులువుగా అమోఘమైన అనేక పాటలను అల్లరి చిల్లరి గా అలపిస్తుంటే అయోమయంతో ఆవేదన చెందుతున్నారు సంగీత ప్రియులు. ఇలాంటి పాటలు వింటే ఆనాడు పాటలు పాడి ఈ ప్రపంచానికి పదనిసలు అందించిన వారు పారిపోయి పరుగులు తీస్తారేమో అన్న ధర్మ సందేహం కలుగుతోంది. ఇక పాటల మాటున పుస్తకా విష్కరణ జరిగిందని ఆ పుస్తకావిష్కరణ లో ఎవరెవరి పుస్తులు తెంచాలని ప్రయత్నాలు చేస్తున్నారని పొద్దుభోని మాటలు చెప్పి అబద్ధపు ప్రచారానికి తెరలేపి అనాధిగా పేరున్న కళారంగానికి మాయని మచ్చ అంట కట్టడం వెనుక ఉన్న అంతర్యమేమిటో విజ్ఞులైన కళాభిమానులు కాస్త గుర్తెరిగి తే కలల్లో ఉన్న కల్మ సాలు కడిగి పారియొచ్చని కొంతమంది కళాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పెన్షన్ల పంపిణీలో పైసా అవినీతి ఉన్నా ఒప్పుకోను

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నేమకల్లులో దివ్యాంగురాలు భాగ్యమ్మ ఇంటికి వెళ్లారు. ఆమె కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆమెకు దివ్యాంగ పింఛను రూ.15 వేలు అందజేశారు. అదే గ్రామంలో రుద్రమ్మ అనే వితంతు మహిళ ఇంటికి కూడా వెళ్లి పెన్షన్ అందజేశారు. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ఇద్దరు మహిళల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందించానని వెల్లడించారు. ప్రజల్లోని ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మెరుగైన పెన్షన్ల ద్వారా వితంతువులు, దివ్యాంగులకు అండగా ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. "అణగారిన వర్గాలకు అండగా ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్లను ఏప్రిల్ నుంచి లెక్కగట్టి ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్లను ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. ఇప్పుడు రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. పెన్షన్ల రూపంలో ఈ ఐదు నెలల్లో రూ.18 వేల కోట్లు పంపిణీ చేశాం.

పెన్షన్ మూడు నెలలకు ఒకసారి కూడా తీసుకునే వెసులు బాటు కల్పించాం. పెన్షను లబ్ధిదా రుల్లో కూలీలు, కార్మికులు ఉన్నారనే ఈ సౌకర్యం తీసుకువచ్చాం. దేశంలోనే ఎక్కువ పెన్షన్ ఇచ్చే రాష్ట్రం మనదే. పెన్షన్ల పంపిణీలో పైసా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశాను. పేదలకు అనేక రకాలుగా మేలు చేయాలని ఉంది... కానీ సమస్యలు చాలా ఉన్నాయి. వైసీపీ ఐదేళ్ల పాలనతో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. ముందు వాటిని బాగు చేయాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు వివరించారు. మీ పంటలకు నీళ్లు ఇస్తానని గతంలో ఇక్కడి రైతులకు హామీ ఇచ్చాను. రాయలసీమను రతనాల సీమగా మార్చుతానని చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచించి ఓటేశారు. అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం ఉంది. రాయదుర్గం అంటే చాలా వెనుకబడిన ప్రాంతం. రాయదుర్గం ప్రాంతం ఎడారిగా మారకుండా చర్యలు చేపట్టాం. రాయదుర్గం ప్రజల్లో వెలుగులు నింపే బాధ్యత తీసుకుంటాం. హంద్రీ నీవాపై రూ.4,500 కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోని ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు చేశాం. ఇక్కడున్న నేమకల్లు ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం.

# ఘోర రోడ్డు ప్రమాదాలు

ప్రజాభూమిప్రతినిధి,విజయనగరం :-

విజయనగరం జిల్లాలో శనివారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం నుంచి విశాఖ వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి అవతలి రోడ్డు వైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ క్రమంలో అటుగా వస్తోన్న లారీ కారును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు స్పాట్‌లోనే మృతి చెందారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు శ్రీకాకుళానికి చెందిన ద్రవిడ కౌశిక్, వడ్డే అభినవ్, మణిమాల, వాహన డ్రైవర్ జయేశ్‌గా పోలీసులు గుర్తించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

కృష్ణా జిల్లా ప్రమాదంలో..

మరోవైపు, కృష్ణా జిల్లాలోనూ జరిగిన ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కంకిపాడు మండలం పునాదిపాడు వద్ద కారు, వ్యాన్ ఢీకొన్న ఘటనలో.. కారులోని ముగ్గురు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వ్యాన్ క్యాబిన్‌లో చిక్కుకున్న డ్రైవర్‌ను స్థానికుల సాయంతో బయటకు తీసి స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## బంగ్లాదేశ్‌లో హిందువుల మీద దాడులపై తీవ్రంగా స్పందించిన ఆరెస్సెస్

న్యూఢిల్లీ:బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై జరుగుతోన్న దాడుల మీద రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తూ శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. ఈ మేరకు ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే ప్రకటనను విడుదల చేశారు.మైనార్టీలపై దాడుల అంశం మీద అక్కడి ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోందని ఆరెస్సెస్ విమర్శిం చింది. ఇటీవల అరెస్టైన చిన్మయ్ కృష్ణ దాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్‌లో హిందు వులు, మహిళలు, ఇతర మైనార్టీలపై జరుగుతోన్న దాడుల మీద ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఆరోపించింది.హిందువులపై దౌర్జన్యాన్ని ఆపాలని, అలాగే ఇస్కాన్ గురువును వెంటనే విడుదల చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది .

# మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు :సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దని.. ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'రైతు పండుగ' సభలో శనివారం ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ఇప్పటివరకూ రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని.. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. 'సరిగ్గా ఏడాది క్రితం ప్రజా ప్రభుత్వం కోసం ఎంతో ఉత్సాహంగా ఓట్లు వేసి.. నిరంకుశ ప్రభుత్వాన్ని దింపి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ పారుతున్నా జిల్లా ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు వలస వెళ్లాయి. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తి చేసిందా.?. ఈ ప్రభుత్వం మాత్రం వరి వేస్తే.. రూ.500 బోనస్ ఇచ్చి వరి రైతులకు పండుగ తెచ్చింది. ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండింది. ఏడాదిలో 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రజా ప్రభుత్వం ఇది. అన్నదాతలకు ఉచిత కరెంట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీది.' అని రేవంత్ తెలిపారు.తన జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని తాను భావించినట్లు



సీఎం రేవంత్ తెలిపారు. 'గతంలో ఎవరూ భూసేకరణ చేయలేదా.?. ప్రాజెక్టులు కట్టలేదా..?. పరిశ్రమలు నిర్మించలేదా.?. మాయగాళ్ల మాటలు విని పరిశ్రమలను అడ్డుకుంటున్నారు. వారి మాటలు విని లగచర్ల ప్రజలు కేసుల్లో ఇరుక్కున్నారు. జిల్లా అభివృద్ధి చేయాలంటే భూసేకరణ చేయాలా..? వద్దా..?. అధికారులను కొడితే.. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు పూర్తయ్యేవా.?. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చెప్పిన మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు. ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుంది. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాం. పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. వచ్చిన అవకాశాన్ని జార విడుచుకోవద్దు. పాలమూరు ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటాను.' అని సీఎం స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కానీ తమ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చి వరి రైతులకు పండుగను తెచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లు కాకముందే కూలిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వేటినీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు."గతంలో ఎవరూ భూసేకరణ చేయలేదా? ప్రాజెక్టులు కట్టలేదా? పరిశ్ర మలు తీసుకురాలేదా? నా జిల్లాకు పరిశ్రమ రావాలని నేను భావించాను. చెప్పుడు మాటలు విని లగచర్ల ప్రజలు కేసుల్లో ఇరుక్కున్నారు" అని వాపోయారు. జిల్లా అభివృద్ధికి భూసేకరణ చేయాలా? వద్దా? అని ప్రశ్నించారు. అధికారులను కొడితే శ్రీశైలం, నాగార్జున సాగర్ పూర్తయ్యేవా? అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చెప్పే మాయమాటలు విని అభివృద్ధిని అడ్డుకోవద్దని సూచించారు. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే అవకాశం మళ్లీ రాదన్నారు. కాబట్టి వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవద్దని సూచించారు.

# తీరాన్ని తాకిన 'ఫెయింజల్' తుపాను... ఏపీలో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుపాను తీరాన్ని తాకింది. తమిళనాడు, పుదుచ్చేరి తీరంలో కారైక్కాల్-మహాబలిపురం మధ్య ఈ తుపాను ముందు భాగం భూభాగంపైకి చేరుకుంది. ఇది పశ్చిమ నైరుతి దిశగా పయనిస్తోందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. తుపాను తీరాన్ని దాటే సమయంలో దాదాపు మూడ్నాలుగు గంటల పాటు గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రస్తుతం ఇది చెన్నైకి దక్షిణంగా 90 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని, గడచిన 6 గంటలుగా గంటకు ఏడు కిలోమీటర్ల వేగంతో పయనిస్తోందని ఐఎండీ వివరించింది.

తుపాను ప్రభావంతో ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ముందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది.

కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. నేడు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో గంటకు 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది.

# రాష్ట్రంలో లోకల్ ఎమ్మెల్యే ట్యాక్స్ అమలు

-వారి అక్రమ ధనార్జనలో వాటాలు పంచుతున్న సీఎం చంద్రబాబు
-తాజాగా కడప జిల్లాల్లో బూడిద కోసం కూటమి ఎమ్మెల్యేలు తన్నులాట
-వారిని కట్టడి చేయాల్సిన సీఎం చంద్రబాబు ఏకంగా బూడిద పంచాయతీ పెట్టారు
-అక్రమార్జనను నిరోధించాల్సింది పోయి సీఎం సెటిల్ మెంట్లు చేస్తున్నారు : మాజీ మంత్రి అంబటి

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

రాష్ట్రంలో లోకల్ ఎమ్మెల్యే(ఎల్ఎం) ట్యాక్స్ అమలు చేస్తున్నారని మాజీమంత్రి, గుంటూరుజిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయని, అవినీతి, దోపిడీలపైనే కూటమి నేతలంతా దృష్టి పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ పోర్ట్ లో పవన్ కళ్యాణ్ సినిమాటిక్ హైడ్రామా ఆడారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కూటమి ఎమ్మెల్యేలు అక్రమ ధనార్జన కోసం బహిరంగ కొట్లాటలకు తెగబడుతుంటే, వారిని కట్టడి చేయాల్సిన సీఎం చంద్రబాబు వారి మధ్య వాటాల పంపకం కోసం సెటిల్ మెంట్లు చేస్తున్నారని దుయ్యబట్టారు. కడపజిల్లాలో కూటమి ఎమ్మెల్యేల మధ్య బూడిద కోసం బజారునపడి కొట్లాటకు దిగితే, దానికి సీఎం సంధానకర్తగా బూడిద పంచాయతీ చేయడం ఇందుకు నిదర్శనమని అన్నారు. గాలి, నీరు, భూమి ఇలా పంచభూతాలను సైతం దోచుకోవడమే తమ పని అన్నట్లుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. తాజా పరిణామాలపై శనివారం సాయంత్రం గుంటూరు కార్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడారు. కూటమి ఎమ్మెల్యేలు ధనదాహంతో నియోజకర్గాల్లో బలవంతపు వసూళ్ళు, వాటాల కోసం తెగబడుతున్నారు. వారిపై చర్యలు తీసుకోవాల్సిన స్థానంలో ఉన్న సీఎం చంద్రబాబు వారి మధ్య సయోధ్య కుదుర్చుతూ, వాటాలు పంచే పనిలో నిమగ్నమయ్యారు. ఇసుక, మద్యం, ప్రైవేటు కాంట్రాక్ట్ లు ఇలా ఎక్కడ చూసినా తమ వాటాల కోసం కూటమి ఎమ్మెల్యేలు నడివీధుల్లో కొట్టుకుంటున్నారు. ఆదిపత్య పోరుతో శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తున్నా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకునే ధైర్యం చేయడం లేదు.

కడపజిల్లాలో బూడిద కోసం కూటమి ఎమ్మెల్యేలు జేసీ ప్రభాకర్ రెడ్డి, ఆదినారాయణరెడ్డిలు బహిరంగంగా పోట్లాటకు దిగారు. నడిరోడ్డుపై వీరంగం సృష్టిస్తూ, ప్రజలన భయభ్రాంతులకు గురి చేశారు. ఒకరిపై మరొకరు సవాళ్ళు విసురుకున్నారు. బూడిద రగడ ముదరడంతో సెటిల్మెంట్ బాబు రంగంలోకి దిగారు. ఏకంగా పంచాయతీ పెట్టి బూడిద సొమ్ములో వాటాలు తేల్చే పనిలోకి దిగారు. అయితే జేసీ ప్రభాకర్ రెడ్డి ఈ పంచాయతీకి గైర్హాజరు అయ్యి మీరు ఏం చేసుకుంటారో చేసుకోమని చంద్రబాబుకే సంకేతాలు ఇచ్చారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపడటానికి ఉన్నారా? సెటిల్ మెంట్ బ్యాచ్ లతో పంచాయతీలు చేయడానికి ఉన్నారా? రాష్ట్రంలో నాణ్యమైన, చౌకధరతో కూడిన మద్యాన్ని ప్రజలకు అందిస్తానని చంద్రబాబు హామీలు గుప్పించాడు. నేడు కూటమి ఎమ్మెల్యేలు, వారి అనుచరగణం చేతుల్లోనే మద్యం దుకాణాలు ఉన్నాయి. లాటరీల పేరుతో మద్యం దుకాణాల కేటా యిం పు చేసినా, తమకు దుకాణాలు ఇవ్వాల్సిందేనని, అందులో భారీగా వాటాలు పంచాల్సిందేనంటూ కూటమి ఎమ్మెల్యేలు బెదిరించి మరీ తమ ఆధీనంలోకి తీసుకున్నారు. నర్సారావుపేట వంటి చోట్ల ఏకంగా బార్లపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసే పరిస్థితిని చూశాం. తాడిపర్తి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఏకంగా తనకు ముప్పై శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనని వీడియో కెమేరాల సాక్షిగా హెచ్చరికలు జారీ చేశారు. లిక్కర్ సిండికేట్ల కోసం కోట్లు పెట్టానని మరో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆడియోల సాక్షిగా దొరికిపోయాడు. కృష్ణాజిల్లా ఉయ్యూరు, గన్నవరం, పెడన నియోజకవర్గాల్లో అసలు లిక్కర్ వ్యాపారులే అడుగు పెట్టలేకపోయారు. బాపట్ల జిల్లా కొల్లూరులో మద్యం షాప్ కోసం జనసేన కార్యకర్తలపై టీడీపీ వారు దాడులు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే మద్యందుకాణాల కోసం జరిగిన దందాలు అన్నీఇన్నీ కావు.రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం ముసుగులో మరోసారి దోపిడీకి కూటమి ప్రభుత్వం తెగబడింది. ఎక్కడైనా ప్రజలకు ఉచితంగా ఇసుక లభిస్తోందా? రాష్ట్రంలోని అన్ని రీచ్ ల్లోనూ కూటమి ప్రభుత్వానికి చెందిన ఎమ్మెల్యేలే పాగా వేశారు. తవ్వకాలు, రవాణా పేరుతో పెద్ద ఎత్తున ఇసుక ఎక్కువ రేట్లతో విక్రయిస్తున్నారు. వీరు ఎంత రేటు చెబితే అంతకు వినియోగదారులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. వైయస్ఆర్ సిపి హయాంలో కన్నా ఇప్పుడు ఎక్కువ రేటుకే ఇసుక విక్రయాలు జరుగుతున్నాయి.

కాకినాడ యాంకర్ పోర్ట్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ ఫక్కీలో హైడ్రామా చేశారు. పీడీఎస్ బియ్యం అక్రమరవాణా అంటూ చేసిన హంగామా ఆశ్చర్యం కలిగిస్తోంది. స్థానిక ఎస్పీ, సివిల్ సప్లయిస్ అధికారులు తనను లెక్క చేయలేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెబుతుంది చూస్తుంటే, ఆయన తన అసమర్థతను తానే ఒప్పుకున్నట్లుగా కనిపిస్తోంది. మీకు సహకరించకూడదని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు చెప్పారా? జనసేన పార్టీకి చెందిన మనోహర్ సివిల్ సప్లయిస్ మంత్రిగా ఉన్నారు. అయినా కూడా ఆ శాఖ అధికారులు తమను పట్టించుకోలేదని పవన్ కళ్యాణ్ చెబుతుంటే ఎలా అర్థం చేసుకోవాలి? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఆరు నెలలు అవుతోంది. కాకినాడ పోర్ట్ ద్వారా పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని గతంలోనే పవన్ కళ్యాణ్ ఆరోపణల చేశారు. దాదాపు 47 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పట్టుకున్నామని సివిల్ సప్లయిస్ మంత్రి ప్రకటించారు. మరి ఈ బియ్యం ఏమయ్యింది? ఈ అక్రమ రవాణాపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు?రాష్ట్రంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు బాధ్యత వహిస్తూ సివిల్ సప్లయిస్ మంత్రి మనోహర్ రాజీనామా చేయాలి. రాష్ట్రంలో పీడీఎస్ బియ్యం రవాణా మాఫియాకు కూటమి ఎమ్మెల్యేలే నాయకత్వం వహిస్తున్నారు. కాకినాడ నుంచి జరిగే అక్రమ రవాణా స్థానిక ఎమ్మెల్యే కొండబాబు, మంత్రి మనోహర్ కు తెలియకుండానే జరుగుతోందా? పర్సంటేజీలు తీసుకుని బియ్యాన్ని వదిలేస్తున్నారు. రెండు చెక్ పోస్ట్ లు దాటి పీడీఎస్ బియ్యం పోర్ట్ లోకి ఎలా వెడుతోంది? పీడిఎస్ బియ్యం తనిఖీల పేరుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హడావుడి చేసిన తరువాత ఈ బియ్యాన్ని తరించే వారి నుంచి వసూలు చేసే పర్సంటేజీలు పెరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చట్టబద్దంగా బియ్యాన్ని ఇతర దేశాలకు తరలించే వ్యాపారులను కూడా బెదిరించి మరీ పర్సంటేజీలు వసూలు చేస్తున్నారు. కమీషన్లు ఇవ్వకపోతే పీడీఎస్ బియ్యం ఉందని కేసులు నమోదు చేస్తామని బెదరిస్తున్నారు. సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెబుతుంటే, కూటమి ఎమ్మెల్యేలు తమ సంపదనను పోగు చేసుకునే పనిలో ఉన్నారు.

ప్రజాభూమి

# అగ్ని ప్రమాద బాధితుల నిత్యవసర సరుకులు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి అయినవిల్లి

అయినవిల్లి మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం చింతన లంక గ్రామములో అగ్ని ప్రమాదమునకు గురి అయిన బాధితులను కలిసిన ఆర్ సి పి ఐ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శి ముత్త బత్తుల నాగమణి అయినవిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు అనంతరం ఆవిడ మాట్లాడుతూ బాధితులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపోయిన వారికి పక్కా ఇల్లు కట్టిస్తూ ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆర్ సి పి ఐ తరపున డిమాండ్ చేశారు ఐదు సంవత్సరాల నుండి కరెంటు స్తంభం ఇంటి మీదకు వాలి ఉన్న కనీసం కరెంటు సిబ్బంది ఏమాత్రం పట్టించుకోలేదని బాధితులు ఆవేశం వ్యక్తం చేశారు విద్యుత్ శెక నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగింది కాబట్టి వాళ్లు కూడా నష్టపరిహారం ఇప్పించవలసిందిగా గ్రామస్తులు వాపోతున్నారు మీ న్యాయమైన కోర్కెలు ప్రభుత్వం నెరవేర్చే వరకు బాధితులకు భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ RCPI అండగా ఉంటుంది అనీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండల కార్యదర్శి ముక్తా బత్తుల గుణవర్ధనమ్మ కమిటీ సభ్యులు కొట్టాల అనంతలక్ష్మి కారపు లక్ష్మి అరుణ తదితరులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ ను ఆధునికరణ చేయాలి..

### టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి గాజువాక



పెదగంట్యాడ: గాజువాక పోర్ట్ రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ను త్వరగా తిన ఆధునికరం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నగర కమిషనర్ సంపత్ కుమార్ కు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్యను వార్డు కార్పొరేటర్ గంద శ్రీనివాసరావు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం ఉదయం కమిషనర్ సంపత్ కుమార్ డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. సందర్భంగా వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని కమిషనర్ కు వివరించారు. గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ సంస్థ ప్రజలు చాలా యాల నుండి ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిశీలించి తరగతి గతన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ ను క్లోజ్డ్ కంపోస్ట్ గా ఆధునికరం చేయాలని, డంపింగ్ యార్డ్ చుట్టూ గ్రీనరీ ని పెంచి కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సమస్య పునరుద్ధరణ కాకుండా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనలు పరిశీలన తీసుకొని రోజులు కంపోస్ట్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీను, బోండా జగన్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్లు విస్తరణ ఎంతో అవసరం

### రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి గాజువాక:



65వ వార్డు రాజీవ్ మార్గం, 66వ వార్డు బీసీ రోడ్డు, కొత్త గాజువాక మూడు కూడలి జంక్షన్, పరిశీలిం చిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు గ్రేటర్ విశాఖ కమిషనర్ జీవీఎంసీ అధికారులు తెలుగుదేశం కార్పొరేటర్స్, వార్డ్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు, ముఖ్యంగా, బీసీ రోడ్డు, అలాగే రాజీవ్ మార్గం, విస్తరణ చేయవలసిన అవసరం ఉందని, అతి తొందరలో ఈ కార్యక్రమం మొదలు పెడతామని రోడ్లు వెడల్పు ఈరోజు చాలా అవసరమని ఈ కూటమి ప్రభుత్వములో త్వరగా పూర్తి చేస్తామని, గాజువాక శాసనసభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కమిషనర్ ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది. వాహనదారులకి అభివృద్ధికి, రోడ్లు విస్తరణ ఎంతో అవసరం ఉందని అతి తొందరలో పనులు మొదలు పెడతామని తెలియజేశారు.

## టైమ్స్ హెల్త్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్న డాక్టర్ బి హెచ్ పి ఎస్ వీర్రాజు

### ఈ అవార్డు ఎంతో బాధ్యత నిచ్చింది.డాక్టర్ వీర్రాజు




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

రాష్ట్రస్థాయిలో 2023-24 సంవత్సరానికి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ సంస్థ మొత్తం వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్, వైద్యుల వారి ప్రతిభ గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్సెలెంట్ అవార్డ్ అందుకోవడం తనకు ఎంతగానో బాధ్యతలను పెంచిందని డాక్టర్ బిహెచ్ పిఎస్ వీర్రాజు పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ పార్క్ హయాత్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ బిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా వీర్రాజు అందుకున్నారు.

ఈ సందర్భంగా శనివారం నాగమల్లి తోట సెంటర్లో ఉన్న టీం హాస్పిటల్లో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ అవార్డ్ అందుకోవడం కన్నా తమ ఆసుపత్రుల్లో వైద్యం అందుకుని ఆరోగ్యవంతులుగా వారి వారి ఇళ్లకు వెళ్ళడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ అవార్డ్ సూర్య గ్లోబల్ ఆసుపత్రి, టీం ఆసుపత్రిలలో తాను పడిన కష్టానికి ఈ అవార్డు దక్కిందన్నారు.తన సిబ్బంది సహకారం మారువలేనిదన్నారు. ఈ అవార్డు అందుకున్న బాధ్యతతో నిరంతరం ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తానని డాక్టర్ వీర్రాజు తెలిపారు.కార్యక్రమంలో ఏవో తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# గణపతిపీఠంలో భగవద్గీత రాజ్యాంగ గ్రంథానికి ప్రత్యేక పూజలు

### అప్పనపల్లిబాలబాలాజీ విగ్రహ ప్రతిష్టతో శ్రీవారి 61వ సహస్రనామార్చన



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారతీయతలో ప్రకృతి ధర్మాన్ని పరమాత్మగా ఆరాధించడం ఎంత పవిత్రమో భారత రాజ్యాంగ ఔన్నత్యం కోసం అధ్యయనం ఆచరణ పరిరక్షణ అంతే రీతిగా పాటించాలని స్వయంభూ కాకినాడ భోగి గణపతి పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్ల పూడి రమణ రాజు పేర్కొన్నారు. సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని గణపతి పీఠంలో శనివారం ఉదయం సుప్రభాత వేళలో శ్రీవారి 61 వ జపయజ్ఞ పారాయణ జరిగింది. కొబ్బరి కాయల రాశి నడుమ అప్పనపల్లి బాల బాలాజీ విగ్రహాన్ని ప్రతిష్టించి సహస్ర గోవిందనామ స్తోత్ర పఠనం నిర్వహించారు. భగవద్గీత రాజ్యాంగ గ్రంథాన్ని సప్తగిరుల పూజలో వుంచి ప్రత్యేక పూజలు చేశారు. పీఠం వ్యవస్థాపక ఉపాస కులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా ప్రజాస్వామ్య దేవాలయంలో కొలువై వున్న రాజ్యాంగ అంశాలు గురించి ప్రతి ఒక్కరూ మరింతగా రాజ్యాంగ విధులను తెలుసుకోవాలన్నారు. ప్రకృతిని ప్రజాస్వామ్యా న్ని కాపాడుకుంటే అవి మనల్ని కాపాడుతాయ ని భగవద్గీతలో ఆత్మ తత్వం జీవన గమ్యం గమ్యసాధనా ఎలా పొందుపర్చబడ్డాయో జాతి జీవన విధానం చైతన్య స్ఫూర్తి ఆత్మను ఆత్మ విశ్వాసాన్ని సంరక్షించే సమ్మేళనంగా రాజ్యాంగం నడిపిస్తు న్నదన్నారు. పంచామృతాలతో విఘ్నేశ్వర స్వామి వేంకటేశ్వర స్వామి వార్ల విగ్రహాలకు అభిషేకాలు చేసి శ్రీవారి ఆరాధకులకుతాంబూలాలు పంపిణీ చేశారు. రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను ప్రవచనం చేశారు. స్వయంభువు కి పంచలోహాల తాప దంతో కాంస్య కవచ ధారణ యజ్ఞం జరిగిన సందర్భంగా పీఠంలో ప్రతిష్టితమైన శ్రీవారి పాదాల వద్ద 108 వారాల పాటు శనివార వ్రత నిర్వహణ జరుగు తున్నదని పీఠం నిర్వాహకులు తెలియ జేశారు.

## నెహ్రూ యువ కేంద్రం మణికర్ణిక యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




ప్రజా భూమి జగ్గంపేట

డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్రం కాకినాడ జిల్లా వారి సహకారంతో మణికర్ణిక యువజన సంఘం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చెన్నారావు గారు మాట్లాడుతూ HIV /AIDS ఎలా వస్తుంది మరియు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఎయిడ్స్ వచ్చిన వారి యొక్క జీవనశైలి కోసం విద్యార్థులకు వివరించారు మణికర్ణిక యువజన సంఘం అధ్యక్షులు గున్నాబత్తుల అనూష మాట్లాడుతూ యువత ప్రత్యేకంగా ఎయిడ్స్ కోసం తెలుసుకోవాలని టీన్ age లో ఎలాంటి పొరపాటు చెయ్యకూడదు అని ఒక్కసారి హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలోకి ప్రవేశిస్తే అది ఆ వ్యక్తి జీవిత కాలం ఉంటుందని హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని hiv తో బాధపడే వారిని సమాజంలో చిన్నచూపు చూడకూడదని ఆమె అన్నారు, వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మినిస్టర్ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ నెహ్రూ యువ కేంద్రం ద్వారా అందిస్తామని NYK వాలంటీర్ ప్రవళిక తెలియజేసారు కళాశాల లెక్చరర్స్ విశ్వనాథం మణికర్ణిక టీం సభ్యులు మొగలంక శ్రీను, మానేపల్లి రాజేష్ పాల్గొన్నారు.

## పిఠాపురంమున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రసాభాసగా సాగింది.

### టౌన్ ప్లానింగ్ లో అన్ని అనుమానాలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ పురపాలక సంఘంలో కౌన్సిల్ సమావేశం రసా బసగా సాగింది. పట్టణం లో అక్రమ కట్టడాలు, లే అవుట్లపై పై కౌన్సిలర్లు అధికారుల మధ్య వాడి వేడి సమావేశం జరిగింది.

ఈ అంశం పై మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ పిఠాపురం 30 వార్డులకు సంబంధించి అక్రమ కట్టడాలు ఖాళీ స్థలాలు కబ్జాలు చేసి వాటిలో ఒకటి షాపుల నిర్మించిన వారికి నోటీసులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులకి హుకుం జారీ చేశారు. టిడిపి కౌన్సిలర్ అల్లవరపు నగేష్ , రాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ పిఠాపురంలోని 30 వార్డులకు సంబంధించి వైసిపి వార్డుల్లో కరెంట్ పోల్స్ వేసి తెలుగుదేశం పార్టీ 6 వార్డులో ఎందుకు వేయలేదు అని , ప్రశ్నించారు. రాయుడు శ్రీనుబాబు బోను దేవా రాజేష్ మాట్లాడుతూ పిఠాపురం మున్సిపల్ పరిధిలో ఉన్న 30 వార్డుల ప్రజలకి మంచినీళ్ళు ఇస్తున్నామా మొరుగునీళ్ళను ఇస్తున్నామా అని అన్నారు. చిత్రాడు చెరువుకు సంబంధించి రెండు మోటర్లు కుమారపురంకు సంబంధించి 8 మోటర్లు ఉండగా ఎందుకు ప్రజలకు మంచినీళ్లు అందించలేకపోతున్నామని అయితే నగర్ , మోహన్ నగర్ ఏడుకాలవల ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ను కోరారు.

## గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామం లో జనసేన కార్యకర్త చిక్కాల కల్కి భగవాన్ గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం కి హాజరైన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.. ఈ కార్యక్రమం లో ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, మాదారపు వీరబాబు, గోకేడ ప్రసాద్, కాయల మణికంత, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు..

## యనమల దివ్య పాలనలో పల్లె ప్రగతి గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వ విఫ్ పెద్ద పీట



ప్రజా భూమి తుని

మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం పల్లెలకు కలిసి వచ్చింది.తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గా గడప గడపకు వెళ్ళిన యనమల దివ్య ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత ఆరు నెలల కాలంలోనే ప్రగతంటే ఇలాగుండాలనే రేంజ్ లో నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వరద పారిస్తున్నారు.పాలనపై పట్టు బిగించిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అభివృద్ధి పనులను పరుగులు పట్టిస్తున్నారు.ఇప్పటికే ఎన్ఆర్జీఎస్ పథకం కింద రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి 12 కోట్లు మంజూరు చేయించిన ప్రభుత్వ విఫ్ తాజాగా మరో 4 కోట్లు మంజూరు చేయించారు.ఈ నాలుగు కోట్లల్లో కోటనందూరు మండలానికి 90 లక్షలు, తుని రూరల్ మండలానికి కోటి 47లక్షలు,తొండంగి మండలానికి కోటి 63 లక్షలు కేటాయించామని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తెలిపారు.గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిధుల కేటాయింపులు చేస్తున్నామని చెప్పారు

## నారా లోకేష్ యోజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పర్చిన అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ లో శనివారం పేదలకు అన్నవితరణ జరిగింది. నారా లోకేష్ యువజన ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గోగినేని రవి చౌదరి మేనల్లుడు రెస్వాంత్ సాయి చౌదరి జన్మదినం సందర్భంగా పేదలకు ఐదు కేజీలు రైస్ బస్తాలు అదేవిధంగా 927 రోజు అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో పేదలకు భోజన వసతి కల్పించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు మాట్లాడుతూ పేదలకు సాయమందించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రెస్వాంత్ సాయి చౌదరి కుటుంబ సభ్యులకు అదేవిధంగా తెలంగాణ ఫౌండేషన్ కార్యదర్శి గోగినేని రవి చౌదరికి రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపాక సాయిరాం,కర్రి వీరబాబు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## కాకినాడలో ఘనంగా కార్మిక రత్న ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 51 వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ డివిజన్ ఆఫీస్ ప్రాంగణంలో అమరజీవి కార్మిక రత్న ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు 51 వ వర్ధంతి కార్యక్రమం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ నాగమహేశ్వర ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ సర్కిల్ సూపర్డెంట్ ఇంజనీర్ జి ప్రసాద్ డీజీఎం ప్రసాద్ ఎస్ ఏ ఓ ఆదినారాయణమూర్తి డి ఈ టి ఉషారాణి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కాకినాడ ఎన్ ఉదయభాస్కర్ ఏ ఏ ఓ కాకినాడ చిట్టి రాధా శ్రీనివాస్ ఏడీలు టౌన్ వన్ వీరభద్ర రావు టౌన్ టు రాజగోపాల చౌదరి రూరల్ సబ్ డివిజన్ టీ విష్ణుమూర్తి ఏఈలు యూనియన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విశ్రాంతి ఉద్యోగులు, విద్యుత్ ఉద్యోగులు కార్మిక సోదర సోదరీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

ఎస్సీ కామేశ్వరరావు చిత్రపటానికి పూలదండతో నివాళులర్పించారు మరియు ఎస్సీఓ ఆదినారాయణ డి ఈ ఉదయ భాస్కర్ ఉషారాణి ఏడీలు జ్యోతి ప్రజ్వలంతో పూలతో నివాళులర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు,



## డిగ్రీ కళాశాలలో"చట్టాలపై అవగాహన కార్యక్రమం"

ప్రజాభూమి, కామవరపుకోట




స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు "కెరీర్ గైడెన్స్ విభాగం" ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ విద్యార్థులు నేటి సమాజంలో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు . అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కామవరపుకోటకు చెందిన ప్రముఖ న్యాయవాది ఈర్ల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ మహిళల సంరక్షణ చట్టాలు గురించి పేర్కొనడంతో పాటు సమాచార హక్కు చట్టం మరియు విద్యా హక్కు చట్టాలు గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, విజయ్ కృష్ణ ,ఉమ, సిబ్బంది చంద్రమోహన్, అన్నపూర్ణమ్మ, రత్నసిరిలో, కుమార్ రాజా తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే అన్నవరం బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కూటమి ప్రభుత్వం.





ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోని ఏజెన్సీ గిరిజన గ్రామాల చిరకాల కోరిక నెరవేరబోతుందని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే అన్నవరం బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మిరియాల శిరీష దేవి చొరవతో అన్నవరం బ్రిడ్జి నిర్మాణం మొదలు పెట్టడం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమక్షంలో అన్నవరం బ్రిడ్జి నిర్మాణం కొరకు మట్టి సాయిల్ టెస్టు చేయుటకు కాంట్రాక్ట్ వచ్చి మట్టి తీసుకోవటం జరుగుతుందనీ వారు అన్నారు. ఇంతకుముందు వచ్చి బ్రిడ్జి నిర్మాణం కోసం పొడవు వెడల్పు కొలతలు తీసుకెళ్లడం జరిగుందని, గత ఐదు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ఈ అన్నవరం బ్రిడ్జి నిర్మాణం చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసం చేసి బ్రిడ్జి మొదలు పెట్టకుండా గాలికి వదిలేయడం జరిగిందని, వి ఆర్ పురం తెలుగు దేశం పార్టీ మండల కమిటీ నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ మండల అధ్యక్షులు గొంది చంద్రయ్య, బేరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మంగతాయారు కుటుంబానికి జమాల్ ఖాన్ ట్రస్ట్ ఆర్థిక సాయం

ప్రజాభూమి, వి.ఆర్.పురం




జమల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా శుక్రవారం రాత్రి వడ్డిగూడెం కాలని పాత ఎన్ జి బి బ్యాంక్ వద్ద పొదిల మంగతాయారు అనే వృద్ధురాలు చనిపోయిన ఆమె కుటుంబానికి ఆర్థిక సాయంగా జమాల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు 5000 రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారి కూతురు మాట్లాడుతూ నిరుపేదలు అయిన మాకు చేసిన ఈ సహాయం అపన్న హస్తం అందిందని, దానికి జామల్ ఖాన్ కి కృతజ్ఞతలు తెలజేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, సర్ఫరాజ్ , ముత్యాల జల బాబు , సిద్దు, శేఖర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి (డాక్టర్ యం.సాయి కిషోర్)

ప్రజాభూమి, వీ.ఆర్.పురం

ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ సాయి కిషోర్ సూచించారు. కళాశాల విద్య డైరెక్టరేట్ వారి ఉత్తర్వుల మేరకు చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా విభాగం, జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన సదస్సులో సాయి కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి ఆరోగ్యకరమైన సమాజం ఎంతో అవసరమన్నారు. ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడంలో యువత పాత్ర కీలకమన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్నమాణిక్యం మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు, అవగాహనతో మాత్రమే ఎయిడ్స్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులను అరికట్ట వచ్చన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ %ః% ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ఎయిడ్స్ పట్ల సామజిక స్పృహ కల్పించడం ద్వారా సమాజంలో ఎయిడ్స్ వ్యాప్తినీ అరికట్ట వచ్చునన్నారు. రసాయనిక శాస్త్ర విభాగాధిపతి కె. శకుంతల మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు సమాజాన్ని మేల్కొల్పడానికి దోహద పడతాయన్నారు. ఎయిడ్స్ వ్యాధి అవగాహన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తృత్వం, పెయింటింగ్, రంగోలి, పోస్టర్ మేకింగ్, ఫేస్ పెయింటింగ్ పోటీలలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్.సాయి కిషోర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకటరావు, జి. హారతి, కె. శైలజ, కె. శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, ఎన్. రమేష్, పి. సుభద్ర, బి. సంగంనాయుడు, వి. శీనయ్య తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏర్పాటుపై పునరాలోచన చేస్తున్నాం

### - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు



బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో ప్రతిపాదిత నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ఏర్పాటుపై పునరాలోచన చేస్తున్నామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2 వేల కోట్లు అంచనా వ్యయంతో చేపట్టే నేవీ ఆయుధ డిపో ప్రాజెక్టు ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే భావనతో ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు తాను కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. అయితే స్థానిక ప్రజల మనోభావాలు , పలు సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ ఈ ప్రాజెక్టు ఏర్పాటు ప్రక్రియపై పునరాలోచన చేస్తున్నామని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందటానికి అవకాశం ఉన్నందున ఇప్పటి వరకు ముందుకు వెళ్లామని, ఏది ఏమైనా ఈ ప్రాజెక్టు విషయంలో స్థానికుల అభిప్రాయాలను గౌరవిస్తామని ఎంపీ తెలిపారు.

## మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్న ప్రజాపందా.

ప్రజాభూమి ,వేలేరుపాడు





సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ శనివారం కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు.సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నిర్మాణ జనరల్ బాడీ సమావేశం మద్దిగట్ల గ్రామంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ అధ్యక్షతన జరిగినది. పార్టీ జెండాను ఎస్కే గౌస్ ఆవిష్కరించారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు ప్రతిపాదించగా, అమర వీరుల ను స్మరిస్తూ, సభ2నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించింది. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చె ల రంగారెడ్డి సభను ఉద్దేశించి ప్రారంభం ఉపన్యాసం చేశారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథాపోలవరం డివిజన్ కమిటీ కి 9మందిని ,జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీకి 7గురిని , పోలవరం డివిజన్ కమిటీ కార్యదర్శిగా కట్టం ముత్యాల రావును, జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ కార్యదర్శిగా సోయం చంద్రరావును గౌస్ ప్రతి పాదించగా , సభఏకగ్రీవం గా ఎన్నుకున్నది. వేలేరుపాడు మండల కమిటీ 16మందిని, మండల కార్య దర్శి గా కట్లరాంబాబును, పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు ప్రతిపాదించారు. కుకునూరు మండలకమిటీ 13 గురు నీ, మండల కార్యదర్శి గా కంగాలకల్లయ్యను, పార్టీ జిల్లా నాయకులు సత్యనారాయణ, ప్రతిపాదించారు. జీలుగుమిల్లి మండలకమిటీ 11మంది ది నీ, మండల కార్యదర్శిగా సోడే విజయను పార్టీ జిల్లా నాయకులుగద్దల ముత్యాల రావు ప్రతిపాదించారు. బుట్టాయగూడెం మండల కమిటీ 9మంది నీ, మండల కార్య దర్శిగా తొడ%శీ%, సీత ను పార్టీ జిల్లా నాయకులు కట్టం వీరాస్వామి ప్రతిపాదించారు. జంగారెడ్డిగూడెం మండలకమిటీ 7గురు నీ, మండల కార్యదర్శిగా పెరు మాళ్ళ శ్రీనును గౌస్ ప్రతి పా దిం చ గా సభ ఏకగ్రీవంగాఎన్నుకున్నది.ఈ కార్య క్రమం అరుణోదయ వారి పాటలతో ముగిసింది.

## పుట్టగొడుగుల పొగాకు బేరలు నిర్మాణం ఎదెచ్చగా పొగాకు బేరన్ల కట్టడాలు

### -జనావాసాల మధ్య బేరన్ పొగాకు వాయు కాలుష్య వ్యర్థాలు.
### -పట్టించుకోని సంబంధిత అధికారులు

ప్రజా భూమి,జీలుగుమిల్లి



చట్టాలను కాపాడాల్సిన అధికారులే ఆ చట్టాలకు తూట్లు పడేలా చేస్తున్నారని జీలుగుమిల్లి మండలం లో కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది.సామాన్య మానవుడు నివాసం కోసం నిర్మించుకునే సాధారణ షెడ్డు కి సైతం అనుమతులు తప్పన సరి అనే పంచాయతీ అధికారులు, బడా బాబులు పరిమితికి మించి అక్రమంగా పొగాకు కూరింగ్ బేరన్ లు నిర్మిస్తుంటే నిద్ర మత్తులో ఉండటం లో ఆంతర్యం తెలియ రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. వన్ ఆఫ్ సెవెంటీ ఖాదరవని రైతులు.మండలం లో ఎన్నడూ లేని విధంగా ఈ బ్యారన్ ల కట్టడాలు ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.మండలం లోని ములగలం పల్లి,స్వర్ణవారిగూడెం, పాలచర్ల ,దర్భగూడెం,తో పాటు మిగిలిన గ్రామాల్లో సుమారు 200కు పైనే నూతన బ్యారన్ ల నిర్మాణం జరుగుతున్నట్లు సమాచారం.వ్యవసాయ భూమిలో భూమిని కన్వర్షన్ చేయవలసింది. వ్యాపార సముదాయ యూనిట్ నిర్మించాలంటే 10ల సంఖ్యలో అనుమతి పత్రాలు పొందాల్సి ఉండగా ఇక్కడ మాత్రం ఏ అనుమతులతో ఈ కట్టడాలు కడుతున్నారో ప్రశ్నార్థకం గా మారింది. మమ్మల్ని అడిగే ధైర్యం ఎవరికి ఉంటుంది. మండలంలో ఆహ్వానంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. అనూహ్యం గా పొగాకు ధర పెరగడం తో ఆశ కలిగిన రైతులు ఉన్నాదానికంటే ట్రిబుల్ సంఖ్యలో బ్యారన్ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు గుస గుస లాడుతున్నారు. రెండు మూడు సంవత్సరాల నుండి పొగాకు కేజీ ధర 500 రూపాయలు ఎక్కడలేని విధంగా పుట్టుకొస్తున్నాయి.ఒకప్పుడు బ్యారల్ లైసెన్స్ కు రెండు లక్షల వరకు ఉండేది. మార్కెట్లో 10 లక్షల రూపాయలు వెళ్ళిందంటే వర్జినీ పొగాకు పైన ఎంత మక్కువ ఉందో అర్థం అవుతుంది. ఈ ఏడాది పారబోసే సూర కూడా ?10 నుంచి 100 రూపాయల వరకు వెళ్ళింది. రైతులు వెనకాడడం లేదు. ఈ నేపథ్యంలో అధికారులు వారిపై చర్యలు తీసుకుంటారా లేకా మామ అనిపిస్తారా వేచి చూడాల్సిందే. ఎప్పటికప్పుడు తాటాకు చప్పుళ్ళు చేస్తున్నారే తప్ప చర్యలు మాత్రం శూన్యం. సంబంధిత అధికారులు నిర్మాణాలను చేపడుతున్న వాటిని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తుంది.

## బి జె పి పార్టీ క్రియాశీల సభ్యత్వ పుస్తకం అందజేత

ప్రజా భూమి,వేలేరుపాడు



భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఆదేశాను సారం బిజెపి పార్టీ బలోపేతం కొరకు మండలం లో ఉన్న ప్రతీ బూత్ స్థాయి లో బిజెపి పార్టీ నుండి పార్టీ సభ్యత్వాలు చేసి క్రియాశీల సభ్యత్వ పుస్తకము ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం లో, వేలేరుపాడు మండల బిజెపి పార్టీ నాయకులు ఓలేటి. నాగదుర్గ అనిల్, సారె. బాబ్జి ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయం లో ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు,చౌటపల్లి. విక్రమ్ కిషోర్, ఏలూరు జిల్లా క్రియాశీల సభ్యత్వ కమిటీ సభ్యులు బొల్లిన. నిర్మల కిషోర్ , ఇందుకూరి. అశోక చక్రవర్తి వర్మ నగరపాటి. సత్యనారాయణ , పార్లమెంట్ కన్వీనర్ కట్నని.కృష్ణ ప్రసాద్ వీరి సమక్షం లో అందజేశారు.

## రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తక్షణం బిల్లులకు తరలించాలి

### పౌరు సరఫరాల జిల్లా మేనేజర్ టి రాధిక

ప్రజాభూమి నిడదవోలు





రోడ్ల పై ఆరబెట్టిన ధాన్యం తక్షణం మిల్లులకు తరలించాలని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి రాధిక రైతులకు విజ్ఞప్తి చేశారు.శనివారం కలెక్టరు ఆదేశాల మేరకు పెరవలి , ఉండ్రాజవరం మండలాల పరిధిలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ టి రాధిక వివరాలు తెలియ చేస్తూ, జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టే నేపథ్యంలో రైతులకి ప్రయోజనం చేకూర్చే విధంగా 2024-25 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. క్వింటాల్ ధాన్యం కొనుగోలు చేసేందుకు కామన్ వెరైటీ కి రూ.2300 , ఏ గ్రేడ్ వెరైటీ కి రూ.2320 కనీస మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 221 రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రాంతాల వారీగా రైతులు కోతలు కొస్తున్న ప్రాంతాలలో కొనుగులు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతోంది అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 202 కొనుగోలు కేంద్రాల ద్వారా 19,916 మంది రైతుల నుంచి 28,727 ఎఫ్ టి వో ల ద్వారా 1,57,700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. ఇందు నిమిత్తం రైతులకి చెల్లించాల్సిన రూ.362 కోట్ల 74 లక్షలకు గాను రూ.300 కోట్ల 64 లక్షలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో కోతలు పూర్తి అయి బహిరంగంగా ఉంచిన, రహదారులపై ఆరబెట్టిన ధాన్యం ను మిల్లులకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకి కనీస మద్దతు ధర కల్పించే దిశలో జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కంట్రోల్ రూం నెంబర్: 8309487151 కు గానీ, .టోల్ ఫ్రీ నంబరు : 1967 కు గానీ ఫిర్యాదు చేయవచ్చునని రాధిక తెలియ చేశారు.ఈ పర్యటన లో ఇంద్రాజవరం తహసిల్దార్ పి ఎన్ డి ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన నీరుకొండ అంజియ్య ఇటీవలే అనారోగ్యానికి గురై జగ్గంపేట కార్తికేయ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు అని తెలిసి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, పరామర్శించిన వారిలో గోకేడ ప్రసాద్, కాయల మణికంఠ, పాలెం బాబీ ఇతరులు ఉన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

# పెద్దనాపల్లి శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మహా గొప్ప అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో పుష్కర కాలువ గట్టుపై వెలిసిన శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ 8 వ వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో సుమారు 4000 మందికి పైగా భారీ కార్తీక అన్న సమారాధన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పుష్పాలంకరణతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా కమిటీ సభ్యులు తీర్చిదిద్దారు. ముందుగా ఆలయ అర్చకులు సురేష్ శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాయకుల చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు,సర్పంచ్,బుద్ధ సూర్య ప్రకాష్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ సంఘ అధ్యక్షులు బుద్ధ ఈశ్వరరావు,యువ నాయకుడు బుద్ధ కృష్ణబాబు,శిలపరశెట్టి వెంకన్న బాబు తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ కోడెల మురళితోపాటు కమిటీ సభ్యులని గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ సంఘ అధ్యక్షుడు బుద్ధ ఈశ్వరరావు, యువ నాయకుడు బుద్ధ కృష్ణంరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో భీశెట్టి ఈశ్వర అబ్బాయి,భీశెట్టి వీరరాఘవ,కాళ్ల రామకృష్ణ,కరణం రాజారావు,ఆలయ కమిటీ చైర్మన్ కోడెల మురళీ కృష్ణ,కమిటీ సభ్యులు కోడెల దుర్గ,ఆళ్ల బుల్లబ్బాయి,ఆడారి వీరబాబు, ఆళ్ల శ్రీను,మళ్ళ పార్వతి,బుద్ధ నానాజీ,సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు,వేగి వీరబాబు,గ్రామంలో ఉన్న అన్ని దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# భక్త జన సందోహంతో కిటకిటలాడిన వారాహి ఆలయం..

ప్రజాభూమి,కాకినాడరూరల్




కాకినాడ రూరల్ మండలం పరిధి కొవ్వూరు గ్రామంలో వెలిసిన వారాహి అమ్మ వారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలి రావడంతో కొవ్వూరు గ్రామం ప్రసిద్ధ పీఠం గా మారింది. ఈ గ్రామానికి చెందిన లక్ష్మి ప్రసన్న వారాహి అమ్మవారికి ఆలయనిర్మాణం చేపట్టి నిత్య హెూమాలు, పూజలు నిర్వహించడం జరుగుతుంది. కార్తీక మాస పంచమి పర్వదినం సందర్భంగా సుమారు 10 వేల మంది భక్తులు వారాహి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన ప్రతీ భక్తుడికి అన్న వితరణ చేశారు. ప్రతీ రోజు కూడా అమ్మవారి దర్శనం అనంతరం అమ్మ వారి ప్రసాదం స్వీకరించ కుండా భక్తులు తిరిగి వెళ్ళరు. ఈ సందర్భంగా వారాహి పీఠం ఉపాసకురాలు లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వారణాసి లో మాత్రమే కొలివై ఉన్న వారాహి అమ్మవారు లోక కళ్యాణం కోసం కొవ్వూరు లో వెలిశారని తెలిపారు. భక్తులు, దాతల సహకారం తో అన్నదానం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ముదునూరి మురళీ కృష్ణంరాజు

## రెండు కుటుంబాలకు రూ.5000 చొప్పున నగదు, నిత్యావసర సరుకులు అందజేత

ప్రజా భూమి ప్రత్తిపాడు



సాయం అంటే ఆమడ దూరం పోయే రోజులివి, ఎదుట వ్యక్తి కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడడం ఖచ్చితంగా గొప్ప విషయమే. నిరుపేదల కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు శనివారం రెండు కుటుంబాలకు తన వంతు సాయం అందించి మరో మారు దాతృత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ప్రత్తిపాడు మండలం, బవురువాక గ్రామానికి చెందిన చింతల లోవరాజు తల్లి ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న వైసీపీ నేత ముదునూరి శనివారం ఆ గ్రామానికి వెళ్లి చింతల కుటుంబాన్ని పరామర్శించి రెండు బస్తాల బియ్యం 5000 రూపాయలు నగదు సాయం చేశారు. అనంతరం గిరిజనుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఒమ్మంగి గ్రామానికి చెందిన మెహరా దేవత ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆమెను ముదునూరి పరామర్శించి రూ.5000 నగదు అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే ఓట్లు పొందడం కాదని,ప్రజల సమస్యలు పరిష్కరించడానికి,ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగాఉండాలన్నారు. ఏ నాయకుడైనా కార్యకర్తపై అనురాగం,అభిమానం చూపిస్తూ మనస్సును గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు రామిశెట్టి బుల్లి రామకృష్ణ(నాని),సర్పంచ్ లక్ష్మి,వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్,కోదండం నాగేశ్వరరావు,సతీష్ రాజు, కోలా తాతబాబు,యాళ్ల ఏసు,మాగాపు శివ,కొప్పన వెంకన్నబాబు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినర్వా విద్యా సంస్థల ఎన్సిసి విద్యార్థులచే ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మినర్వా కళాశాల జూనియర్ మరియు సీనియర్ విభాగ ఎన్సిసి విద్యార్థులు, సామాజిక సేవ మరియు సమాజాభివృద్ధిలో భాగంగా డిసెంబర్ 1 వరల్డ్ ఎయిడ్స్ డేని పురస్కరించుకుని ప్రత్తిపాడు గ్రామ పురవీధుల్లో ఎయిడ్స్ అవగాహన



ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మినర్వా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.హరిబాబు జెండా ఊపి ప్రారంభించారు. ప్రత్తిపాడు మెయిన్ రోడ్డు నందు ర్యాలీ చేసి,అల్లూరి సీతారామరాజు కూడలిలో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ అనేది అంటూ వ్యాధి కాదు ఇది ఒక అంటించుకునే వ్యాధి మరియు ఎయిడ్స్ కు మందు లేదు నివారణ ఒక్కటే మార్గం అంటూ నినాదాలు చేశారు. సీనియర్ విభాగం ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ జి జి సత్యనారాయణ ఎన్సిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది ఎన్సీసీ విద్యార్థులు, కళాశాల ఎన్సిసి అధికారులు లెఫ్టినెంట్ జి జి సత్యనారాయణ,థర్డ్ ఆఫీసర్ ఎన్ రవికుమార్, లక్ష్మణ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటి బాదుడు గ్యారంటీ అనే రీతిలో కూటమి ప్రభుత్వం: మాజీ మంత్రి కురసాల కన్నబాబు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అసలు కూటమి నాయకుల మధ్య సఖ్యత ఉందా అనే అనుమానం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన లో సామాన్య ప్రజలకు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు కూటమి ప్రభుత్వం పై తన దైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం తన పార్టీ కార్యాలయం లో కన్నబాబు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు కావాలని జనసేన బీజేపీ కలిసి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కాకముందే ప్రజలపై అనేక రకాలుగా బాదుడు కార్యక్రమం చేపట్టారని దానిలో భాగమే విద్యుత్ చార్జీలు పెంపు అని బాబు షూరిటీ బాదుడు గ్యారంటీ ప్రారంభం అయిందని కన్నబాబు విమర్శించారు సాక్షాత్తు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి




నే రాష్ట్రానికి సంబంధించిన పోర్టు లో రానీవటం లేదని అన్నారంటె కూటమి ప్రభుత్వంలో ఏమీ జరుగుతుందని అనుమానం ప్రజల్లో మొదలైందని అన్నారు సా క్షాత్తు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కాకినాడ పోర్టులో ఎవరైనా తీవ్ర వాదులు వస్తే ఎవరూ సమాధానం చెపుతారని అనడం ఆయన ప్రభుత్వాన్ని ఆయనే ప్రశ్నించు కున్నారని అన్నారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరిగినా తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు.

# ఏలేశ్వరంలో విజయ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లోని డాక్టర్ విజయ బాబు నూతనంగా నిర్మించిన విజయ హాస్పిటల్ ప్రారంభోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, మాజీ మంత్రి మాజీ స్పీకర్ శాసనమండలి అధికార పక్ష నేత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష హాజరై హాస్పటల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు వరపుల సుబ్బారావు, ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అలమండ చలమయ్య పాల్గొన్నారు.

# మై ఎమ్మెల్యే యాప్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ యనమల దివ్య




ప్రజాభూమి తుని

నిరంతరం ప్రజాసమస్య పరిష్కరిస్తూ నియోజకవర్గం అభివృద్ధికి భవిష్యత్ ప్రణాళికలు రచయిస్తున్న ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజలకు మరింత చేరువ అవుతున్నారు. ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్న ఆమె తాజాగా మై ఎమ్మెల్యే యాప్ ను ఆవిష్కరించారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యనమల దివ్య ఈయాఫ్ ను ఆవిష్కరించారు. అంతకు ముందు సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ సెలబ్రేషన్ నిరాడంబరంగా జరిగింది. ప్రభుత్వ విఫ్ గా యనమల దివ్య బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో కూటమి నాయకులు ఈకార్యక్రమాని నిర్వహించారు. ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కు కూటమి నేతలు శుభాకాంక్షలు తెలిపారు

# గొల్లప్రోలులో ఘనంగా రుద్ర సహిత చండీ హెూమం

ప్రజాభూమి, గొల్లప్రోలు



కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గొల్లప్రోలు లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రుద్ర సహిత చండీ హెూమం నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 108 మంది పుణ్య దంపతులచే వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య రుద్ర సహిత చండీ హెూమం నిర్వహించారు. చండీ హెూమం నిర్వహించిన పుణ్య దంపతులచే సాయంత్రం కోటి దీపోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి పెద్ద బాబీ ఆధ్వర్యంలో ఆల్ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఆ పాపాల భైరవుడు ఎవరంటారూ

## ఉత్తరాధి పీఠం భూముల పీట ముడి న్యాయం కోసం వలసపాకల రైతులు డిమాండ్

ప్రజా భూమి తుని



మనులు...మన్యాలు..ఏదైతేనేమి ...కావల్సిన వాళ్లకు కావల్సినంత వైకాపా నేతలు దోచుకు పెట్టారు. సామాన్యుడు ఏదైనా పనికి వెళ్తే సవాలక్ష ప్రశ్నలు వేసే రెవిన్యూ యంత్రాంగం...బడాబాబులకు ఎర్ర తివాచీ పరిచి మూడో కంటికి తెలియకుండా వందల ఎకరాల భూములను ఆన్లైన్లో చూపించిన వైనాలు ఒక్కొక్కటిగా వెలుగు జూస్తున్నాయి. వైకాపా పాలనలో గుట్టు చప్పుడు లేకుండా సాగిన బాగోతాలు వెరిఫై చేయాలన్న డిమాండ్లు పుట్టుకొస్తున్నాయి. ఇంతకీ..వీరి...వీరీ.. గుమ్మడి పండు..వీరి పేరేంటని తల పట్టుకుంటున్న జనం ఆమోసాల పాపాల భైరవుడి కథలు ఎన్నెన్ని అని ప్రశ్నిస్తున్నారు. తాజాగా తొండంగి మండలంలో దర్జా దొంగల గుట్టు చప్పుడుగా నడిపిన మరో యవ్వారాన్ని పి.అగ్రహారం రైతులు బయటపెట్టారు. తమ అధీనంలో ఉన్న మఠం భూములు తమకే చెందేలా రెవిన్యూ యంత్రాంగాన్ని ఆదేశించాలని తెలుగు దేశం పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడికి వలసపాకల రైతులు మొరపెట్టుకున్నారు. సుమారు 200మంది రైతులు మూకుమ్మడిగా తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చి ఈమేరకు ఎమ్మెల్యే యనమల దివ్య కు వినతి పత్రం అందజేశారు. పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ముందు రైతులు తమ మొర వినిపించారు దీనిపై సానుకూలంగా స్పందించిన యనమల తగిన న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. దీని వెనుక ఉన్న కథేంటంటే..18 శతాబ్దంలో సంవత్సర కాలంలో పిఠాపురం రాజా వారి సంస్థానంపి.అగ్రహారంలోని ఆంజనేయ స్వామి టెంపుల్ దూపదీప నైవేద్యాల కోసం 410 ఎకరాల భూమిని వలసపాకల ఉత్తరాధి మఠానికి కట్టబెట్టారు. వందల ఎకరాలు కావడంతో అప్పుడే గ్రామంలోని నిరుపేదలు దాదాపు 162 మంది రైతులకు ఆభూములే జీవనాధారమైయ్యాయిక్రయ విక్రయాలు,ఆడబిడ్డల లాంఛనాలు ఇత్యాధి కార్యాలు ఈభూములతోనే సాగుతున్నాయి. తమఅధీనంలో ఉన్న భూములకు పూర్తి హక్కులు కల్పించాలని రైతులు, భూములు తమవేనని శ్రీరామద్రమూర్తి మఠం కోర్టు గడపెక్కాయి. ప్రస్తుతంవ్యవహారం కోర్టు లిటిగేషన్ లో ఉన్నాయి. ఇరు వర్గాలకు చెందకుండా రెండేళ్ల కిందటి వరకు ఈ భూములు రెడ్ మార్క్ లో ఉండేవి. అయితే తార్ మార్ తక్కెడ మార్ అన్నట్టుగా వైకాపా నేతల వత్తాసుతో ఈభూములన్నీ శ్రీరామచంద్రమూర్తి ఉత్తరాది మఠం చెందినవిగా ఆన్ లైన్ లో చూపించడంతో నివ్వెర పోయిన రైతులు చేసేదేమీ లేక సమయం కోసం ఎదురుచూపులు పెట్టారు. తెలుగుదేశం అధికారంలోకి రావడంతో ఆశలు చిగురించాయి. ఈవ్యవహారాన్ని పెద్దాయన దృష్టికి తీసుకొచ్చారు

# దాతృత్వం చాటుకున్న ముదునూరి మురళీ కృష్ణంరాజు

## రెండు కుటుంబాలకు 5000 చొప్పున నగదు, నిత్యవసర సరుకులు అందజేత

ప్రజాభూమి శంఖవరం :

సాయం అంటే ఆమడ దూరం పోయే రోజులివి, ఎదుట వ్యక్తి కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడడం ఖచ్చితంగా గొప్ప విషయమే. నిరుపేదల కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ ప్రత్తిపాడు వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు శనివారం రెండు కుటుంబాలకు తన వంతు సాయం అందించి మరో మారు దాతృత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... ప్రత్తిపాడు మండలం, భావురువాక గ్రామానికి చెందిన చింతల లోవరాజు తల్లి ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న వైసీపీ నేత ముదునూరి శనివారం ఆ గ్రామానికి వెళ్లి చింతల కుటుంబాన్ని పరామర్శించి రెండు బస్తాల బియ్యం 5000 రూపాయలు నగదు సాయం చేశారు. అనంతరం గిరిజనుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఒ మ్మంగి గ్రామానికి చెందిన మెహరా దేవత ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆమెను



ముదునూరి పరామర్శించి 5000 నగదు అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అంటే ఓట్లు పొందడం కాదని,ప్రజల సమస్యలు పరిష్కరించడానికి,ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగాఉండాలన్నారు. ఏ నాయకుడైనా కార్యకర్తపై అనురాగం, అభిమానం చూపిస్తూ మనస్సును గెలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి బుల్లి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మి, ఏనుగు శ్రీనివాస్,కోదండం నాగేశ్వరరావు, సతీష్ రాజు, కోలా తాతబాబు, యాళ్ల ఏసు, మాగాపు శివ,కొప్పన వెంకన్న బాబు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బి.ఓ.సి సంక్షేమ బోర్డు ను తక్షణమే పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలి.

## - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు.

ప్రజాభూమి, కాకినాడ

భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన “అమరవీరుల సంస్మరణ సభ” అచ్చుతాపురం రైల్వే గేటు, పైళ్ళమ్మ తల్లి గుడి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అచ్యుతాపురం వినాయకుడి గుడి సెంటర్ నుండి అచ్చుతాపురం రైల్వే గేట్ ,పైళ్ళమ్మ తల్లి గుడి వద్ద ఏఐఎఫ్ టు యు జండా పోల్ వరకు ఎర్రజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు అధ్యక్షతన సభ జరిగింది. సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. ఈ సభకు ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అమరుల త్యాగాలను కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలుపై




మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు, వివక్షత, మతోన్మాదం వంటి రుగ్మతలు తీవ్రంగా పెరిగాయన్నారు. అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రజల కోసం పోరాడుతున్న వారిని, అమాయక ఆదివాసులను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నిధులను పక్కదోవ పట్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే బి. ఓ .సి సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని, కాకినాడ జిల్లాలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్ , పి డి ఎస్ యు (వి), రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, మడికి సత్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి నారాయణ మూర్తి, రాయుడు గోవిందు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు తిరుమల శెట్టి వెంకటరమణ, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు ఏళ్లే సత్తిబాబు, డి.సురేష్, అనుష్క, దుర్గ భవాని,జాను, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర్, కనిగిరి శీను, బాలాజీ, బంగారు ప్రసాదు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# హెల్మెట్ ధారణ భారం కాదు.. మన బాధ్యత

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు గజిల్లా కోర్ట్ ఆవరణలో "రోడ్డు ప్రమాదాల నివారణ" మరియు "హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత" పై కోర్ట్ సిబ్బంది కి విజ్ఞాన మరియు అవగాహనా శనివారం సదస్సు నిర్వహించారు. రాజమహేంద్రవరం లో వివిద బ్యాంకుల సహకారం తో హెల్మెట్ లేకుండా ద్వి చక్ర వాహనం నడిపే ఔట్ సోర్సింగ్ సిబ్బంది కి హెల్మెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం ప్రమాదకరం మరియు చట్టరిత్య నేరం అని తెలిపారు.అతి వేగం ప్రమాదకరమని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించి ఎవరు వాహనాలు నడపరా దని అన్నారు. హెల్మెట్ ధరించడం శిరస్సు పై బరువుగా భావించుకుండా అది మీ బాధ్యతగా భావించాలి అని తెలిపారు.

# బియ్యం అక్రమ రవాణాపై పవన్ కళ్యాణ్ చొరవ సంతోషకరం!

## బిజెపి అధ్యక్షులు సలాది వీరబాబు.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



డిప్యూటీ సీఎం హెూదాలో పవన్ కళ్యాణ్ శుక్రవారం కాకినాడలో ఫౌరుసరఫరాలశాఖకు సంబంధించిన తనిఖీలల్లో చూపిన చొరవ సంతోషకరంగా ఉందని ఆయన ఎక్కడికైనా వెళ్లి విచారణచేసే అర్హతఉందని కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు సలాది వీరబాబు అన్నారు ఈమేరకు ఆయన శనివారం మాట్లాడుతూగతంలో బిజెపి తరఫున మేం కూడా బియ్యం అక్రమ రవాణాపై ప్రశ్నించామని , ప్రస్తుతం జగన్ మాట్లాడుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన అన్నారు.అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందంపై విచారణ జరపాలని వీరబాబు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# పిఎంఏవై గృహాలకు దరఖాస్తులు చేసుకోవచ్చు!

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి ,రామచంద్రపురం



డిసెంబర్ 15 లోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. రామచంద్రపురం నియోజవర్గంలో నూతనంగా గృహ నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు ఇది ఒక శుభవార్త అని ప్రభుత్వము ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము మళ్లీ ప్రారంభించిందన్నారు . ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారులు పూరి పాకలో గాని, పెంకుటిల్లు లేదా అద్దె ఇంట్లో ఉంటూ సొంత స్థలం కలిగి ఉన్నవారు, ఇంటి పునాదులు, బేస్మెంట్లు మొదలుపెట్టి పూర్తి చేసిన వారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. పైన ఉదాహరించిన అర్హతలు కలిగి ఉన్నవారు వారి రేషన్ కార్డ్ జిరాక్స్, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జెరాక్స్, బ్యాంక్ అకౌంట్, ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు, పొజిషన్ సర్టిఫికెట్ తీసుకుని గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో లేదా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గానీ ఆన్లైన్ లో లబ్ధిదారుల పేరు, వివరాలు డిసెంబర్ 15 తేదీలోగా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అర్హులైన లబ్ధిదారులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీమ్ ని ఉపయోగించుకో వలసిందిగా మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

# శ్రీబాల త్రిపురసుందరి సమేత అగస్తేశ్వర స్వామికి అన్నాభిషేకం!

ప్రజాభూమి రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీబాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామి వారికి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ స్వామివారికి అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు .కెవిఆర్ హాస్పిటల్ అధినేత కోట వెంకటరమణమూర్తి వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ చెరుకుపల్లి గణేష్ శర్మ బ్రహ్మత్వంలో చీమల కొండ వినోద్ శర్మ, మద్దిరాల శ్రీనివాస దత్తు, ఆలయ అర్చకులు కొత్తలంక ఎర్రయ్య శాస్త్రి, స్వామివారికి రుద్రాభిషేకము, అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, స్వామివారికి అభిషేకించిన అన్నాన్ని అన్నప్రసాదంగా భక్తులకి అందించగా భక్తి శ్రద్ధలతో స్వీకరించారు.



# కాపునాడు నాయకులు రాంగోపాల్ వర్మపై ఫిర్యాదు

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

సోషల్ మీడియా లో కాపులపై అనుచితంగా పోస్టులు పెట్టిన సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాపునాడు నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ వీరబాబుకు ఫిర్యాదు పత్రం అందించారు. '2023 జనవరి 8న చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ కావడంపై వర్మ సోషల్ మీడియా లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. సమాజంలో అశాంతి రగిలేలా, కులాల మధ్య అంతరాన్ని సృష్టించేలా అనాగరిక ధోరణితో వ్యవహరించార'ని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాపునాడు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అబ్బిరెడ్డి శ్రీరామ్మూర్తి, నాయకులు గంగుమళ్ల శ్రీనివాస్, సత్తి దత్తుడు, అడబాల తాతాకాపు, విళ్ల సుబ్బారావు, తోట శ్రీను, జాంబ తిరుమనాథం తదితరు లు ఫిర్యాదు చేశారు.

# కార్యకలాపాలు నిర్వహించని బోట్స్ మ్యాన్ సొసైటి ల అనుమతులు రద్దు చేయాలి

## అనుమతులు పొందిన సొసైటి ల కార్యకలాపాలు పై 48 గంటల్లో నివేదిక అందజేయాలి

## రీ టెండర్ ప్రక్రియ పై ఎస్ వో పి అనుసరించి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



డిసిల్టేషన్ పాయింట్స్ ఆధ్వర్యంలో కనీస స్థాయిలో త్రవ్వకాలు జరిపే విధానం ఉండాలనీ, ఇందులో ఎటువంటి విచలనం (డివైయేషన్ ) లేకుండా పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, డి ఎల్ ఎస్ ఎ చైర్మన్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శనివారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా పరిధిలో 140 బోట్స్ మ్యాన్ సొసైటి లకి డిసిల్టేషన్ పాయింట్స్ వద్ద ఇసుక త్రవ్వకాలు జరిపేందుకు అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. సంభందిత బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులు జీవన భృతి కొరకు చేసుకున్న విజ్ఞప్తిని అనుసరించి ఇసుక త్రవ్వకాలు జరపాల్సిందిగా అనుమతులు జారీ చేశామని తెలిపారు. అందుకు అనుగుణంగా ఆయా బోట్స్ మ్యాన్ సొసైటిలు కనీస స్థాయిలో త్రవ్వకాలు చేపట్టాలని, ఆ ప్రక్రియపై పర్యవేక్షణా తప్పనిసరి అని ఆదేశించారు. 48 గంటల్లో ఏ ఏ బైట్స్ మ్యాన్ సొసైటి ల రోజుకి ఎంత చొప్పున ఇసుక త్రవ్వకాలు జరిపారో ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమగ్ర నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఎటువంటి త్రవ్వకాలు నిర్వహించకుండా నిరార్ధకంగా బోగస్ గా ఏర్పడిన బోట్లు మ్యాన్ సొసైటి ల అనుమతులు నివేదిక ఆధారంగా రద్దు చేయాలన్నారు. ఆమేరకు వొచ్చే కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి తెలియ చేశారు.

ట్రాక్టర్ల ద్వారా ఉచిత ఇసుక సరఫరా విధానం పై గణాం కాలు తెలియ చెయ్యాలని, అధికారుల సమక్షంలో నమోదు చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా సరఫరా విధానం ఉండాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ విధానంలో ఎంతమందికి ప్రయోజనం చేకూర్చగలిగాం తెలుసుకోవడం సాధ్యం అవుతుందని తెలిపారు. ఆర్డీవోలు ఈమేరకు చర్యలు తీసుకోవడం, వొచ్చే సమావేశంలో నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఓపెన్ రిచ్ లలో త్రవ్వకాలు, లోడింగ్ సమాంతరంగా చేపట్టాలని, డంప్పింగ్ చేయరాదని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. రాఘవ ఏజెన్సీస్ కి ఇచ్చిన అనుమతులు డిసెంబర్ 20 తో ముగుస్తుందని అధికారులు కలెక్టరు కి వివరించారు. ఈ నేపథ్యంలో కొత్తగా సెమీ మెకన్సైజ్డ్ విధానం లో ఇసుక త్రవ్వకాల కోసం ఏజెన్సీ గుర్తించే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానంతో పాటు, "ఈ ఎమ్ డి" మొత్తాన్ని పెంచాలని ఆదేశించారు. టెక్నికల్ కమిటీ లో జి ఎస్టీ అధికారిని కూడా సభ్యునిగా నియమించాలని కలక్టర్ తెలియ చేశారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సుమటో గా కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణా జరిపే పాయింట్స్ వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో కొత్తగా నాలుగు ఓపెన్ రిచ్ లని గుర్తించామని, వేమగిరి (కడియం) , తిపర్రు (పెరవలి) , పెండ్యాల (నిడదవోలు) , పందలపర్రు (నిడదవోలు) జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. వీటికి జియో గ్రాఫికల్ విధానం రీచ్ కి పేరు ప్రతిపాదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమన్వయ శాఖల కమిటీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సిఫార్సు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పి ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఈ ఈ (ఇరిగేషన్ రివర్ కన్సర్వేటరీ) ఆర్ కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా భూగర్భ జల అధికారి వై శ్రీనివాస్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారి బి వి గిరి లు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 5,128 మంది సిబ్బంది అధ్వర్యంలో 2,37,389 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ కి చర్యలు

## 9041 క్లస్టర్స్ పరిధిలో 5128 మంది సిబ్బందిచే ఇంటి వద్దనే పంపిణి పంపిణీ

## తొగుమ్మి గ్రామంలో దివ్యంగ తల్లి కొడ్డుకులకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ

## - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా వ్యాప్తంగా 5,128 మంది సిబ్బంది అధ్వర్యంలో 2,37,389 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ కి చర్యలు తీసుకోవడం జరిగింది తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 17 కేటగిరి ల కింద 2,37,389 మందికి రూ.101 కోట్ల 63 లక్షల 33 వేల రూపాయల ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.శనివారం ఉదయం కొవ్వూరు మండలం తొగుమ్మి గ్రామంలో ఆర్డీవో రాణి సుస్మిత తో కలిసి ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టరు పాల్గొన్నారు.డిసెంబర్ 1 వ తేదీ ఆదివారం ప్రభుత్వ సెలవు దినం నేపథ్యంలో నవంబర్ 30 వ తేదీ శనివారం ఉదయం పెన్షన్ లు ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 18 రూరల్ మండలాల్లో, 3 పట్టణ ప్రాంతాల్లో 9041 క్లస్టర్స్ పరిధిలో 5128 మంది సిబ్బందిచే ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేయనున్నట్లు కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొగుమ్మీ గ్రామంలో దివ్యాంగులైన తల్లి కొడుకులకు తామరపల్లి నూకరత్నం, తామరపల్లి సంతోష్ లు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు అనుకోని కారణాల వలన పెన్షన్ పంపిణీ అందుకోలేని పెన్షన్ తీసుకోని పింఛనుదారులకు మూడు నెలల వరకు పెన్షన్ బకాయిలు చెల్లించబడతాయని పేర్కొన్నారు. పింఛనుదారులు 3 నెలలు నిరంతరంగా పింఛను తీసుకోని వారిని శాశ్వత వలసగా పరిగణించి వారి పెన్షన్ నిలిపివేయబడుతుందని, అభ్యర్థనను తేదీ నుండి 3 నెలల లోగా ఎలాంటి బకాయిలు లేకుండా రోల్బ్యాక్ పింఛను విడుదల చేస్తామని కలెక్టర్ తెలియ చేశారు. కుటుంబ పోషణ కోసం ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందే పెన్షనర్ మరణిస్తే జీవిత భాగస్వామి పెన్షన్ ప్రామాణిక ఆపరేటింగ్ విధానం లో పెన్షన్ మంజూరు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 11 గంటలకి జిల్లా లో 237389 మంది పెన్షన్ దారులకు గాను 215424 (90.75 శాతం) ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పూర్తి చేసి నట్లు తెలిపారు.ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, కొవ్వూరు మండలం, అర్బన్ ప్రాంతంలో 536 క్లస్టర్ ఏరియాలో 265 మంది సిబ్బంది ద్వారా 14,048 మందికి పింఛన్లు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎంపిడివో కాశీ సుశీల, పంచాయతీ సెక్రెటరీ ఉయ్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కె.వి స్టేట్ హెూం బాలల పరివేక్షణ గృహం సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె ప్రకాష్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రకాష్ బాబు పట్టణంలోని కె.వి. స్టేట్ హెూం బాలుర పర్యవేక్షణ గృహమును శనివారం సందర్శించారు.ముందుగా ప్రకాష్ నాగర్ లోని కె.వి. స్టేట్ హెూం ను సందర్శించి అక్కడ వసతులని పరిశీలించారు. ఆ తరువాత బాల సదనమును సందర్శించి చిన్నారులతో మాట్లాడరు. వారికి అక్కడ ఏ విధమైన అసౌకర్యం ఉన్న తెలియజేయాలన్నారు. అనంతరం ఉద్యోగినుల వసతి గృహమును సందర్శించి వసతులను పరిశీలించారు. ఆ వసతి గృహ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్కడ అందచేస్తున్న ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం బాలుర పర్యవేక్షణ గృహమును సందర్శించిన న్యాయమూర్తి అక్కడి వసతులను పరిశీలించి బాలురుతో కాసేపు మాట్లాడరు. శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలన్నారు. న్యాయ మార్గాన్ని అనుసరిస్తే జీవితంలో ప్రశాంతత, గౌరవం లభిస్తాయని లేదంటే జీవితం దుర్బలం అవుతుందని వివరించారు. వారికి ఎలాంటి న్యాయ సేవలు కావాలన్న జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కి తెలియజేయాలన్నారు.

# ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో రూపు రేఖలు మారుతున్న కాలనీలు!

**మూడు కోట్ల 34 లక్షల నిధులతో సిసి రోడ్లు నిర్మాణ పనులు.**

**నిరాదరణకు గురైన కాలనీలకు నూతన శోభ.**

**సీసీ రోడ్లు నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ.**

**ఊపందుకున్న ఎన్ ఆర్ జి ఈ ఎస్ సీసీ రోడ్ల నిర్మాణ పనులు.**

ప్రజాభూమి ,రామచంద్రపురం.





మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులతో ఏళ్ల తరబడి నిరాధారణకు గురైన కాలనీలలో నూతన శోభ సంతరించుకుంటుంది. కాజులూరు మండలానికి మూడు కోట్ల 34 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఎంపీడీవో జె. రాంబాబు తెలియజేశారు.దీంతో మండల పరిధిలో 26 గ్రామ పంచాయతీల్లో ఈ పనులు ఆయాచోట్ల వేగవంతగా జరుగుతున్నాయన్నారు.కాగా తిప్పరాజుపాలెం గ్రామంలో ఏళ్ల తరబడి నిరాధారణకు గురైన శ్రీరామనగర్ కాలనీలో సుమారు 200 మీటర్ల పొడవు గల రెండు సిసి రోడ్ల రహదారి పనులు గ్రామ సర్పంచ్ యాళ్ళ మాణిక్యాంబ ఆంజనేయ వరప్రసాద్ (అంజిబాబు) ఆధ్వర్యంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అయితే ఇక్కడ 160 మంది లబ్ధిదారులు గల కాలనీలో కేవలం 20 మంది లబ్ధిదారులు గృహాలు మాత్రమే నిర్మించుకోగా ఇప్పటివరకు సరైన రహదారి లేకపోవడంతో మట్టి రహదారితోనే సరిపెట్టుకున్నారు. వర్షం వస్తే బురదలోనే కొద్దిపాటి నిర్మించుకున్న గృహాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఇక్కడ గత కొద్దికాలం క్రితం పంచాయతీ నిధులతో ఒక సిసి రోడ్డు నిర్మాణం జరిగిన అంతంతమాత్రంగానే ఉంది . దీంతో ఇక్కడ లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు మొగ్గు చూపలేదు. అలాగే ఇక్కడ విద్యుత్తు త్రాగునీరు సదుపాయం లేకపోవడం మరో కారణం కాగా, ప్రస్తుతం 11 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ పనులు ఇప్పటికే గ్రావెల్ రహదారులు నిర్మాణంతో నూతన శోభ సంతరించుకుంది. గత టీడీపీ హయాంలో ఏర్పడిన కాలనీకి మళ్ళీ కూటమి ప్రభుత్వం హయాంలో ఇక్కడ రహదారులు నిర్మించుకోవడం కాలనీవాసుల ఆనందానికి అవధులు లేవు. అయితే ఇక్కడ కాలనీలో గత నాలుగు సంవత్సరాల క్రితం పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణానికి కాలనీవాసులు శ్రీకారం చుట్టారు. అని వార్యకారణలతో నిధులు లేమితో ఆ ఆలయ పనులు పూర్తికాలేదు. ఆలయం పూర్తి కావాలంటే దాతల సహకారం కోసం ఇక్కడ కాలనీవాసులు ఎదురుచూస్తున్నారు. తాత్కాలికంగా ఆంజనేయస్వామిని ఒక షెడ్డులో ఉంచి నిర్మాణం చేపట్టిన కారణంగా ప్రస్తుతం ఒక రహదారికి ఆ తాత్కాలిక షెడ్ అవరోధంగా ఉంది . తొలుత ఇక్కడ రహదారి నిర్మాణానికి తాడి చెట్లు ,విపరీతమైన పొదలతో ఉన్న రహదారిని శుభ్రం చేసి గ్రావెల్ తో నింపి రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అలాగే ఇక్కడ విద్యుత్తు కొరకు త్వరలో స్తంభాలు ఏర్పాటు చేసే ప్రయత్నంతో పాటు మరోపక్క త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ మాణిక్యంబ ఆంజనేయ వర ప్రసాదు ఈసంధర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఈ కాలనీలో మిగిలిన రహదారులకు ప్రస్తుతం గ్రావెల్ తో రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు ఈ సందర్భంగా అంజిబాబు పేర్కొన్నారు.





# బిసి బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలకు వినతి పత్రం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు వారిని కలిసి పట్టణంలో బిసి హై స్కూల్ స్థాయి బాలికల వసతి గృహం ఏర్పాటు అన్ చేయాలని బిసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ జేఎసి మరియు బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో,వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ జేఏసీ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ మాదాసు రంగనాయకులు, మాజీ రజక సేవా సంఘం రాష్ట్ర మాజీ డైరెక్టర్ కనిగిరి బాల వెంకటరమణ గారు, ఎస్ టి యు నాయకులు హనుమంతరావు రిటైర్డ్ ప్రిన్సిపల్ బాలశంకర్ , లక్ష్మీనారాయణ ,గాలం కాశయ్య గారు,బత్తిని శ్రీనివాసులు దేవలూటి శంకర్ తుల్లూరి రమణ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ భోగాని శ్రీనివాసరావు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన పింఛన్ తీసుకునే లబ్ధిదారులతో పింఛన్ తీసుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలోరాయవరం పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు రెండవ సచివాలయ కార్యదర్శి అనిషా మహిళా పోలీస్ నాగలక్ష్మి.సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

ప్రజాభూమి, రాప్తాడు



స్వామియే శరణమయ్యప్ప అంటూ మండల కేంద్రంలోని రాప్తాడులోభక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని అయ్యప్ప మాలదారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శని వారం అయ్యప్ప స్వామి మూల విరాట్ ను ప్రత్యేక వాహనంలో అలంకరించి అయ్యప్ప మాల దారులు భజనలతో, జ్యోతులతో అయ్యప్ప స్వామి ఊరేగింపు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గురుస్వాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ఈ గ్రామోత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు .

# కేతగుడిపి కేదారేశ్వరుని సేవలో మాజీ ఎమ్మెల్యే అన్నా దంపతులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం కేతగుడిపి గ్రామంలో సుప్రసిద్ధ శ్రీ గంగా పార్వతీ సమేత కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా గిద్దలూరు మాజీ. శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గౌ అన్నా రాంబాబు శ్రీమతి దుర్గాకుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమ పూజ చేశారు.వారితో పాటుస్థానికనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం నందు మార్కాపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ చీఫ్ బయోకెమిస్ట్ శ్రీ చకిముకి శ్రీనివాసులు పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మరియు వారి సతీమణి శ్రీమతి ఇమ్మడి నాగ సుందరి ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో వారు చేసిన సేవలను తెలియజేస్తూ, నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, బెల్లంకొండ రామకృష్ణ, కంబం వెంకట రమణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్ పి నిమర్యాదపూర్వకంగా కలిసిన కందుల

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కాపురం నియోజకవర్గ తెదేపా నేత కందుల రామిరెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు విషయాలను చర్చించుకున్న ఇరువురు. మరియు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలి: జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్

.ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని శ్రీ సాయి చైతన్య హైస్కూల్లో చెకుముకి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంబరాల్లో 8 9 10 తరగతిల నుంచి మొదటి స్థానం సాధించిన కే.లహరి, వై.వైష్ణవి, డి.నాగశ్రీ లకు బహుమతులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరుద్ర కన్వీనర్ డాక్టర్ బి శరత్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కనబరిచి, భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. సాయి చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్షలు దోహదం చేస్తాయన్నారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టులలోని తమ సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు యువత మూఢనమ్మకాలను పారద్రోలాలన్నారు. ఈ సందర్భంగా మ్యాజిక్ ప్రదర్శననునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి కృష్ణ, శంకర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక యూత్ కన్వీనర్ ఏనుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ తీరుపై డెలిగేట్ చైర్మన్ విస్మయం

- ఛాంబర్ లోనే అధికార పార్టీ కౌన్సిలర్లతో చర్చలు
- చర్చించకుండానే అజెండాను ఆమోదించిన అధికార పార్టీ కౌన్సిలర్లు
- సమస్యలపై అధికారులను నిలదీసిన వైసిపి కౌన్సిలర్లు

ప్రజాభూమి, హిందూపురంటౌన్





హిందూపురం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తీరుపై మున్సిపల్ తాత్కాలిక చైర్మన్ బలరామిరెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరు కావడం కోసం మున్సిపల్ తాత్కాలిక చైర్మన్ తో పాటు 15 మంది వైసీపీ కౌన్సిలర్లు కార్యాలయానికి వచ్చారు. అయితే కౌన్సిల్ హాలు తలుపులు తెరవకపోవడంతో వారందరూ బయటే నిలబడి పోయారు. అప్పటికే టిడిపికి చెందిన కౌన్సిలర్లతో పాటు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన కౌన్సిలర్లు కమిషనర్ ఛాంబర్ లో మంతనాలు జరుపుతున్నారు. ఏకంగా సమావేశంలో పాల్గొనకుండానే అజెండాలోని 49 అంశాలను కమిషనర్ చాంబర్ లోనే ఆమోదం తెలిపి వెళ్ళిపోవడానికి వారందరూ సిద్ధమయ్యారు. కమిషనర్ చాంబర్ లోకి మీడియా ప్రతినిధులను సైతం అనుమతించకుండా రహస్యమంతనాలు జరిపారు. ఇదే సమయంలో తాత్కాలిక చైర్మన్ బలరామిరెడ్డి కమిషనర్ చాంబర్ ముందు నిలబడి కమిషనర్ తీరుపై విస్మయం వ్యక్తం చేశారు. 11 గంటలకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ సకాలంలో వైసిపి కౌన్సిలర్లు అందరూ హాజరైనారు, అధికారులు దానికి అవసరమైన ఏర్పాట్లను చేయాల్సి ఉన్నప్పటికీ, ఏర్పాట్లు చేయకుండా అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు మంతనాలు ఎట్లా చేస్తారంటూ మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సిన అధికారులు అధికార పార్టీకి ఏజెంట్లుగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తగదన్నారు. తాత్కాలిక చైర్మన్ బలరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు బయటకు వచ్చి, ఆయన్ను సముదాయించి కౌన్సిల్ హాలుకు తీసుకెళ్లారు. కౌన్సిల్ హాలులో సైతం అధ్యక్ష స్థానంలో ఉన్న కుర్చీ తీసివేయించి, మరో కుర్చీ వేయడంపై చైర్మన్ మళ్లీ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్ష స్థానానికి సంబంధించిన మున్సిపల్ సిబ్బంది తీసుకొచ్చి వేశారు. చైర్మన్ సభ ప్రారంభించక ముందే అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ రమేష్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా హిందూపురం అభివృద్ధికి నిధులు తీసుకొచ్చారని మాట్లాడ సాగారు. దీంతో తాత్కాలిక చైర్మన్ బలరామిరెడ్డి సభా ప్రారంభించక ముందే సభ్యులు మాట్లాడడం సభా మర్యాద కాదని, ఒక సీనియర్ కౌన్సిలర్ గా ఉన్న మీకు సభా మర్యాద తెలియదా అంటూ రమేష్ కుమార్ ను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడారు. దీంతో రమేష్ కుమార్ తనకు కేటాయించిన కుర్చీలో కూర్చున్నారు. అనంతరం చైర్మన్ సభను ప్రారంభించారు. వెంటనే టిడిపి కౌన్సిలర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురం మున్సిపల్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 750 కోట్లు పట్టణాభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ పరిపాలన కాలంలో పట్టణంలో కనీస అభివృద్ధి సైతం చేపట్టలేదని విమర్శించారు. రూ. 750 కోట్లల్లో రూ.92 కోట్లతో రోడ్ల అభివృద్ధి, రూ. 120 కోట్లతో నీటి సమస్య పరిష్కారం, రూ. 450 కోట్లతో పట్టణంలో భూగర్భ మురుగు కాలువ నిర్మాణం, మరో రూ. 90 కోట్లతో ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ అజెండాను తాము ఆమోదిస్తున్నామని కూటమి కౌన్సిలర్లు చేతులెత్తి అజెండాను ఆమోదించి సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో వైసిపి, టిడిపి కౌన్సిలర్లు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పట్టణ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను రద్దు చేయడం సరైన పద్ధతి కాదని, అధికారంలో ఏ పార్టీ ఉన్న అభివృద్ధికి పాటు పడాలన్నారు. అయితే రూ. 750 కోట్లతో వివిధ అభివృద్ధి పనుల కోసం 49 అంశాలతో కూడిన అజెండాలోని ఒక్క అంశం పైన సైతం అధికార పార్టీ కౌన్సిలర్లు చర్చించకుండానే పట్టుమని పది నిమిషాలు సైతం సభలో లేకుండా అజెండాను ఆమోదించి వెళ్లడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో కూడా కేవలం నామమాత్రంగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించి చేతులు దులుపుకున్నారని వైకాపా కౌన్సిలర్లు ఆరోపించారు. అభివృద్ధి పనులు చేపట్టిన గుత్తే దారులతో వాటాలు తీసుకోవడానికి చూపించే శ్రద్ధ ప్రజా సమస్యలపై చర్చించారని వైసిపి కౌన్సిలర్లు పేర్కొన్నారు. బయటకు వచ్చిన కూటమి కౌన్సిలర్ల నాయకుడు రమేష్ కుమార్ మాట్లాడుతూ, అభివృద్ధిని ఓర్వలేక వైసిపి కౌన్సిలర్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో పురపాలక సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. సభ నుంచి అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు, వారికి మద్దతు పలికిన కౌన్సిలర్లు వెళ్లిపోయినప్పటికీ వైసిపి కౌన్సిలర్లు అజెండాలోని ప్రతి విషయంపై మున్సిపల్ కమిషనర్ ను నిలదీశారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, ప్రారంభించిన పనులను రద్దు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రతి వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ప్రజలు ఏ ఏ సమస్యలు ఎదుర్కొంటున్నారు అని వారిని అడిగి ఆయా వార్డుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. అలాంటి పనులు రద్దు చేయకుండా, పనులను పూర్తి చేయాలని కోరారు. వైసిపి కౌన్సిలర్లు అడిగిన ప్రతి ప్రశ్నలకు కమిషనర్ సంఘం శ్రీనివాసులు వివరించారు. చైర్మన్ ఎంపిక జరిగి 20 రోజులు కావస్తున్నప్పటికీ చాంబర్ ఎందుకు కేటాయించలేదని కౌన్సిలర్లు మల్లికార్జున, నాగేంద్రబాబులు కమిషనర్ నిలదీశారు. దీనిపై కమిషనర్ కనీస సమాధానం సైతం చెప్పలేదు. అజెండాపై చర్చ జరుగుతున్న సమయంలోనే అధికారులు మరో నాలుగు అంశాలతో కూడిన అజెండాను సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిని ఆమోదించడానికి కౌన్సిల్ లో బలం లేకపోవడంతో ఇది ఆమోదం తెలిపారా...? లేద అన్నది ఎవరూ చెప్పలేదు. అయితే మురుగు కాలువల శుభ్రం చేయడానికి కోసం రూ: 80 లక్షలతో కేటాయిస్తూ అజెండాలో చేర్చిన అంశాలపై వైసిపి కౌన్సిలర్లు అందరూ డీసెంట్ ఇచ్చారు. గతంలో సైతం డీసిల్టేషన్ పేరుతో పెద్ద అవినీతి జరిగిందని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ లేకుండానే అధికారులు సభను మమ అనిపించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ జబీవుల్లా, మున్సిపల్ ఇంజనీర్లు బాలసుబ్రమణ్యం, మోహన్, వాణి, ఇతర అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన కందుల ఓబుల్ రెడ్డి హాస్పిటల్ చైర్మన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అమరావతి సీఎం క్యాంపు కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసిన డా . కందుల గౌతమ్ నాగి రెడ్డి .ఈ సందర్భంగా పలువురు మంత్రులను , ఎమ్మెల్యేలను , ముఖ్య నాయకులను కూడా గౌతమ్ రెడ్డికలిశారు .ముఖ్యమంత్రి కార్యదక్షత , సమయస్ఫూర్తి పట్టుదల నేటి యువతరం అలవర్చు కోవాలని , అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు ని గౌతమ్ రెడ్డి అన్నారు ఏపీలో ఏ అంటే అమరావతి అని , పి. అంటే పోలవరం అని చంద్రబాబు నిరంతరం రాజధాని నిర్మాణం కోసం దేశ విదేశీ ప్రతినిధులతో చర్చిస్తూప్రభుత్వ పరిపాలనా యంత్రాగాన్ని పరుగులు పెట్టిస్తూఒకపక్క సంక్షేమ రంగంలో సమతుల్యత పాటిస్తూ ఇరిగేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరిశ్రమలువిద్య , వైద్య పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబుదార్శనికత మన కొత్త రాష్ట్రానికి ఎంతో అవసరమని గౌతమ్ రెడ్డి తెలియజేసారు ..

# కుల ధ్రువీకరణ మంజూరులో ఇబ్బందులు తొలగించాలి

**రఘు రామనాధ కమిటీ సిపారస్సులు అమలు చేయాలి**
**ప్రభుత్వానికి రాష్ట్ర సూర్యబలిజ సంఘం విజ్ఞప్తి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సూర్య బలిజ సామాజిక వర్గానికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ సూర్య బలిజ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ ఎదురుగల అనుపమ ఫంక్షన్ హాలులో శనివారం ఆంధ్రప్రదేశ్ సూర్యబలిజ సంఘం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు మద్దెల కైలాస బాబూ, సంఘం విశాఖ జిల్లా కార్యదర్శి మద్దుల వీరభద్ర రావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి గూడూరి వెంకట కొండల మోహనరావులు మాట్లాడుతూ సూర్యబలిజ సామాజికవర్గం సమస్యలపై ప్రభుత్వం వేసిన రఘురామనాధ కమిటీ సిఫారస్సులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్ధించారు. సూర్యబలిజల పోరాటం ఫలితంగా తమ సామాజికవర్గానికి కుల ధ్రువీకరణపత్రాలను సూర్యబలిజ పేరుతో ఇవ్వాలని గత ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందన్నారు. అయితే సూర్యబలిజగా ధ్రువీకరణ పత్రం ఇస్తున్నప్పటికీ బ్రాకెట్లో కళావంతులు, గరికగా పెట్టడం దురదృష్టకరమన్నారు. కులధ్రువీకరణలో కళావంతులు, గరిక పదాలను తొలగించాలని కోరారు. సూర్యబలిజలు దేవాలయాలతో అనుబంధమై ఉంటారని కావునా వారికి దేవాలయాల కమిటీలలో సముచిత స్థానం కల్పించాలన్నారు. పేదరికంలో ఉన్న సూర్యబలిజలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. సూర్యబలిజలకు సబంధించి ఇనామ్ భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. సూర్యబలిజల కులగణన చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యబలిజలు 2లక్షల జనాభా ఉన్నారని, అయితే ప్రభుత్వం 50వేలగా లెక్క చూపుతుందన్నారు. సూర్యబలిజల కులగణన తమ సంఘం తరపున నిర్వహిస్తామని, ప్రభుత్వం ఆమోదించి, జనాభాప్రాతిపదికన సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. సూర్యబలిజ మహిళల ఆర్థికాభివృద్ధికి సబ్సిడీతో కూడిన రుణాలను, సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రఘురామ నాధ కమిటీ సిఫారస్సులను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ హామీని నెరవేర్చాలని కోరారు. గత ప్రభుత్వంలో సూర్యబలిజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుచేసిన విధంగానే తమ సామాజిక వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆకార్పొరేషన్ ద్వారా సంక్షేమపథకాలను అమలు చేయాలని కోరారు. టిడిపి ఎన్నికల ముందు సాధికార కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని దాని స్థానే కార్పొరేషన్ను ఏర్పాటుచేయాలని కోరారు. సూర్యబలిజలు అంతా సమిష్టిగా ఉండి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి కేశవులు, రాజమండ్రి సంఘం అధ్యక్షులు సరిదే రాయుడు, కార్యదర్శి కెవి సత్యనారాయణ, కోశాధికారి యండమూరి శ్రీనివాసరావు, అడ్వయిజరీ బోర్డు సభ్యులు కెవివి ప్రసాద్, డాక్టర్ కె మురళీమోహన్, కాళే శ్రీనివాస్, సూర్యబలిజ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాళే చిన్ని, వివిధ జిల్లాల నుండి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి సేవలో శ్రీ ప్రతాప్ స్వామిజీ





ప్రజా భూమి, రామచంద్రాపురం

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమమహేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ. కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా లోక కళ్యాణం కొరకు ప్రత్యేక పూజలు, దీపారాధన, విశేష అభిషేకాలు నిర్వహించినపూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం అందులోను మాస శివరాత్రి మహాదేవుడికి అత్యంత ప్రీతికరమని అతి పురాతనమైన మహిమగల క్షేత్రం యాగంటి క్షేత్రమని ఈ క్షేత్రంలో శివయ్యని దర్శించుకుంటే సర్వపాపాలు తొలిగి సంతోషకరమైన జీవితాన్ని పొందవచ్చునని తెలిపారు.

# మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో క్యాంపస్ సెలక్షన్ లో 48 మంది విద్యార్థులు ఎంపిక

## ఫార్మసి ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మల్లికార్జున.




ప్రజాభూమి,చంద్రగిరి:

ఎ రంగంపేట మోహన్ బాబువిశ్వవిద్యాలయంలో నిఫార్మసీ కాలేజీ విద్యార్థులు 48 మంది ప్రముఖఆరోగ్య సంరక్షణ సంస్థ(ఏ జి ఎస్) హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారాఎంపికయ్యారు.మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో జరిగినక్యాంపస్ ప్లేస్ మెంట్ లో ఎంపికైనట్టుఫార్మసీ ప్రిన్సిపాల్ బి .మల్లికార్జున తెలిపారు.ఈ క్రమంలో విద్యార్థిని విద్యార్థులకు ఎం బి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కరుణాకరన్, రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, ఫైనాన్స్ డైరెక్టర్ బి. రవి శేఖర్ అభినందించారు.

# కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డి పీ ఎం ఓ





ప్రజా భూమి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసులు. కుప్పం బాదురు పరిధిలోని హెల్త్ సెంటర్లను సందర్శించారు. మిట్ట కండ్రిగ గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో వచ్చిన రోగులను మెరుగైన సేవల అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కుప్పం బాదురు పీహెచ్సీలో రికార్డులను పరిశీలించి, మెడికల్స్ వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న ఆరోగ్య కార్యకర్తలను వైద్యులను సంప్రదించాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సందర్శించి విద్యార్థులకు పరిశుభ్రత ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య విధానంపై అందించే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజేశ్వరి, పూర్ణిమ, పీహెచ్ సిబ్బంది ,నాగేంద్ర కుమార్, నరేష్ బాబు , ప్రకాష్ , వి. వరప్రసాద్ రావు, సుబ్బలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారులి

# తనయుడు వేధింపులు భరించలేక రోకలి బండతో కొట్టి చంపిన తండ్రి

ప్రజాభూమి, పులివెందుల



తనయుడి వేధింపులు భరించలేక తండ్రి రోకలి బండతో కొట్టి తనయుడిని చంపిన సంఘటన పులివెందుల మండలం ఎర్రబల్లి తాండాలో శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది పోలీసుల కథనం మేరకు పులివెందుల మండలం ఎర్రబెల్లి తాండాకు చెందిన కుల్లాయప్ప నాయక్ భార్య ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది,అయితే వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని నిర్లక్ష్యంతో తన తల్లి మృతికి కారకుడు అయినాడని తండ్రి కుల్లాయప్పను ఆయన కుమారుడు రాజ్ కుమార్ నాయక్ వేధిస్తూ, ఘర్షణ పడుతూ ఉండేవాడు ప్రతిరోజు కుమారుడు వేధిస్తూ ఉండడంతో గతంలో కుల్లాయప్ప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు పోలీసులు తెలిపారు . శుక్రవారం అర్ధరాత్రి కుల్లాయప్పను రాజ్ కుమార్ కొట్టడంతో తీవ్ర మనస్తాపం చెందిన కుల్లాయప్ప శనివారం తెల్లవారుజామున మిద్దెపై నిద్రిస్తున్న రాజ్ కుమార్ ను రోకలిబండ తీసుకొని తల మీద బాధడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న డి. ఎస్. పి మురళి నాయక్, సీఐ జీవన్ గంగానాథ్ బాబు, ఎస్సై విష్ణు నారాయణ లు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టా రు.రాజ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ

**వానలు వచ్చిన వరదలు వచ్చిన లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేయాల్సిందే**

**జోరు వానలో ఆగని పించన్ పంపిణీలు: సంతోషం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**పాకాలపంచాయతీగాంధీనగర్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

ప్రజాభూమి,చంద్రగిరి:

డిసెంబర్ 1వ తేదీన ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను ఒకరోజు ముందుగానే అవ్వ, తాతలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా పాకాల మండలం, పాకాల పంచాయతీ గాంధీనగర్ లో కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వం ముందు రోజు నవంబర్ 30వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100% పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పెంచిన పెన్షన్ ను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే మన ముఖ్యమంత్రి





చంద్రబాబు నాయుడు ఒక్క రోజు ముందు పెన్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వంనాయకులు, కార్యకర్తలు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా కరాటి ఛాంపియన్ షిప్ పోటీలలో బ్లూమింగ్ బడ్స్ విద్యార్థుల విజయ కేతనం..!

ప్రజాభూమి,చంద్రగిరి:

చంద్రగిరి స్థానిక బ్లూమింగ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు అన్నిరంగాలలలో తమ సత్తా చాటుతున్నారు. ఒక వైపు చదువులోను మరో వైపు క్రిడలలోను దూచుకుపోతున్నారు. ఇందులో భాగంగా ఈ నవంబర్ నెలలో తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఫస్ట్ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్-2024 వారు నిర్వహించిన కరాటే పోటీలలో సుమారు 2000మంది పాల్గొనగా అందులో చంద్రగిరి బ్లూమింగ్ బడ్స్ స్కూల్ కి చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు.పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న రెడ్డిపల్లి కేయాన్ అండర్ 6 ఇయర్స్,20 కేజీల కేటగిరిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించగా, 6వ తరగతి చదువుతున్నా రెడ్డిపల్లి వరీష అండర్ 14ఇయర్స్-35 కేజీల కేటగిరిలో ద్వితీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించించారు. పాఠశాలలో విజేతలను అభినందిస్తూ , వారిని ఉద్దేశించి పాఠశాల కరెస్పాండెంట్ బి.హితేంద్రనాథ్ రెడ్డి



మాట్లాడుతూ "తైక్వాండో మరియి కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన ధృడమైన సంకల్పం తో పాటు ఏకాగ్రత కలుగు తుందని తెలిపారు. అలానే విద్యార్థులు కేవలం చదువులో మాత్రమే కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండాలని అవి సమాజంలోనూ, భవిష్యత్తులో ను ఎదురయ్యే ఎన్నోసవాళ్లను ఎదుర్కోనేలా సంసిద్ధపరుస్తుందిఅని తెలిపారు.మన బ్లూమింగ్ బడ్స్ విద్యార్థులసర్వతోముకాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంది పెర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ బి.హితేంద్రనాథ్ రెడ్డి,కారాటే మాస్టర్.ఆర్.బాలజి పాల్గోన్నారు.

# కబ్జాలు చేసే చరిత్ర వైకాపా నాయకులదే

## టిడిపి నాయకులు అలాంటి నీఛ కార్యక్రమాలకు పాల్పడరన్న రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి మహబూబ్ బాషా

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు ఈద్గా సమీపంలో ఇళ్ల స్థలాలను టిడిపి నాయకులు కబ్జా చేస్తున్నారని కొద్దిమంది మహిళలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవని కబ్జాలు చేసే చరిత్ర వైకాపా నాయకులదేనని, అలాంటి నీఛ కార్యక్రమాలకు మేము పాల్పడమని టిడిపి మైనార్టీ అధికార ప్రతినిధి మహబూబ్ భాష అన్నారు. మాకు ఉన్న ఎకరా 20 సెంట్లు భూమికి సంబంధించి అన్ని ఆధారాలు మా దగ్గర ఉన్నాయనిఆయనఅన్నారు. వైకాపా నాయకులు తెర వెనకాల ఉండి నాటకాలు ఆడిస్తున్నారన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన స్థలాలు కబ్జా చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. మా దగ్గర ఉన్న సర్వే నెంబర్ లో ఉన్న భూమిని కొలత లు వేసి ఎంతవరకు వస్తుందో అంతవరకే మేము తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆందోళ న చేసిన మహిళలకు ఇచ్చిన సర్వే నంబర్ భూమి వేరని,



మా సర్వే నెంబరు భూమి వేరని ఆయన అన్నారు. కేవలం లబ్ధిదారులను కొంతమంది రాజకీయ కోణంలోనే సమస్యలు సృష్టిస్తున్నారని, పేదవారి స్థలాలను ఆక్రమించుకోవాల్సిన అవసరం మాకు లేదని రెవెన్యూ అధికారులు కొలతలు వేసి ఎవరికి సంబంధించిన భూములను వారికి కేటాయించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ జనరల్ సెక్రటరీ కాశీం వలి, టిడిపి నాయకులు గంగాధర్ రెడ్డి, కర్ణ నాగార్జున రెడ్డి, నాగిన్ భాష, కరీముల్లా,శ్రీను లు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు ఆర్థిక సాయం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు అన్నారెడ్డి భూపాల్ రెడ్డి తనవంతు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా శనివారం అన్నా రెడ్డి భూపాల్ రెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల లో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి, అంకాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి పై అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమం

ప్రజాభూమి, బ్రహ్మంగారి మఠం:

బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో శనివారం నాడు డిసెంబర్ ఒకటవ తేదీ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ యస్.కె వల్లి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ యూనిట్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం గురు స్వప్న విద్యార్థినీ విద్యార్థుల చేత హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై యువత,ప్రజలు అవగాహన కలిగి ఉండి ఆ మహమ్మారి వ్యాధి పైన సమాజంలోని తోటి వారికి అవగాహన కలిగించాలని హెచ్ఐవి వ్యాధి వ్యాప్తి నివారణకు నిరంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు అవగాహన కలిగిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న వారి పట్ల ఆదరణ భావం కలిగి ఉండి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలాగా వారిపట్ల వివక్షత లేకుండా సేవలు అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జగన్,శారద,బాలసుబ్బయ్య,తులసి,కుమారి,సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




# కొప్పల ప్రభాకరారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

ప్రజాభూమి, పులివెందుల



గనుల రంగ నిపునుడు యస్ యు యమ్ ఎస్ గ్రూప్ అధినేత పులివెందుల తాలూకా బ్రాహ్మణ పల్లె గ్రామ వాసి అయిన కె.నారాయణ రెడ్డి (టీచరు) రామ లక్ష్మమ్మ ల కుమారుడు అయిన కె.ప్రభాకర రెడ్డి కి ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీ సర్చ్ యూనివర్సిటి వారు వారి ప్రతిభను గుర్తించి "బిజినెస్ డెవలప్మెంట్, సోసియల్ సర్వీస్ నందు గౌరవ డాక్టరేట్ ను వి. బాబు విజియన్ ఎసియా ఇంటర్నేషనల్ కల్చర్ అడ్వైసర్ చేతుల మీదగా తమిళనాడు లోని హోసూరు నందు ప్రధానం చేయటం జరిగినది. ఇందులో యూనివ ర్సిటీ వ్యక్తులు పాల్గొన్నారు. గౌరవ డాక్టరేటుకు ఎంపిక అయినా ఆయన్ని పలువురు నిర్మాణ రంగ నిపుణులు, ఇంజనీర్లు, స్నేహితులు, సోదరులు అభినందించారు.

# పార్టీ కి కార్యకర్తలే మూల స్తంభాలు

ప్రజాభూమి, వేంపల్లె



పార్టీ కి కార్యకర్తలే మూల స్తంభాలు అని వేంపల్లి టీడీపీ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్ , ఆదిత్యా రెడ్డి, రామాంజనేయరెడ్డి , కమటం హరికుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. శనివారం పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు వేంపల్లిలో వారు టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ గెలుపునకు కార్యకర్తలే మూల స్తంభాలు అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కార్యకర్తకు సభ్యత్వం చేయించాలని అమలు చేయడం హర్షణీయమని అన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో ప్రజలు స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వం స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి, వెంకట రమణ , రామాంజనేయులు, రాహుల్, చావలి శేఖర్ తదితరులు కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.

# టిడిపి నాయకులు మాకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను ఆక్రమించాలని చూస్తున్నారని మహిళల ఆందోళన

ప్రజాభూమి, , పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు ఈద్గా సమీపంలో మాకు ప్రభుత్వమిచ్చిన ఇళ్ల స్థలాలను టిడిపి నాయకులు కబ్జా చేయాలని చూస్తున్నారని స్థలాలు ఇచ్చిన మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం వారికి ఇచ్చిన ప్లాట్ల వద్ద విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు స్థలాల ను బిపిఎల్ కింద స్థలాలు మంజూరు చేయడం జరిగిందని వాటిలో మాకు ఉన్న శక్తి మేరకు బేస్ మెట్ ఏర్పాటు చేసుకున్నామని వారన్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు డబ్బులు లేక అలానే ఉన్న స్థలాలను టిడిపి నాయకులు మా భూమిలో ఉన్నాయని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నార ని వారు వాపోయారు. పేదవారమైన మాకు ప్రభుత్వమిచ్చిన మా స్థలాలను ఎవరు ఆక్రమించ కుండా రెవెన్యూ అధికారులు కాపాడాలని వారు కోరారు.

# చరిత్ర సృష్టించాలన్న.. చరిత్ర తిరగరాయాలన్న చంద్రబాబు తోనే సాధ్యం

**కుటుంబ ఆదరణ కరువైన, బరువైన వారికి పెన్షన్ పెద్ద ఆదరణ**
**ఆరు నెలలలో రెండవసారి 30వ తేదీ పెన్షన్**
**మాజీ పట్టణ అధ్యక్షుడు**

ప్రజాభూమి పులివెందుల టౌన్



చరిత్ర సృష్టించాలన్న చరిత్ర తిరగరాయాలన్న చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, ఆరు నెలలలో 30 తేదీనే రెండుసార్లు పెన్షన్ ఇచ్చి చరిత్రను తిరగరాసిన ఘనుడు చంద్రబాబునాయుడు అని మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం ఆయన బ్రాహ్మణపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ఖజానా ఖాళీగా ఉన్నా పెన్షన్ దారులను దృష్టిలో ఉంచుకొని 30వ తేదీ రెండుసార్లు ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వంలో మూడు నాలుగు తేదీలలో పెన్షన్లు ఇచ్చిన రోజులు ఎన్నో ఉన్నాయన్నారు.టెన్షన్ గా ప్రతి నెల వృద్ధులకు నాలుగు వేలు, వికలాంగులకు 6000అర్హులైన లబ్దిదారులకు అందజేయడంతో కుటుంబంలో ఆదరణ కరువైన బరువైన వ్యక్తుల పంచ ప్రాణాలను అవి నిలుపుతాయి అన్నారు. సామాజిక పింఛన్లు వయో వృద్ధులకు ఊరటవితంతువులకు బాసటరోగ పీడితులకు భరోసా దివ్యాంగులకు ఆసరా ఈ డబ్బులు నిలుస్తాయన్నారు.పింఛన్లు పొందుతున్న లబ్దిదారులు కన్న పిల్లలపై పూర్తిగాఆధారపడటంలేదు అన్నారు. మందు బిళ్లలకుఆందోళన చెందటంలేదు, ప్రతి నెల ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ తోటెన్షన్ లేకుండా శేషజీవితాన్ని గడుపుతున్నారన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి రాలేకపోయినా పింఛన్ల దారులకు మూడు నెలలకొకసారి పింఛన్లు తీసుకునే వెసులుబాటు కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. భర్త దూరమైన వితంతువులైన వనితలకు మరుసటి మాసం నుంచే పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తొందరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఇలా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒకటికి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వం దే అన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యంలు పేర్కొన్నారు. ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్ ఓ.చంద్రహాసరెడ్డి,వారి సోదరుడు సీనియర్ జర్నలిస్టు ఓ.వెంకటరామిరెడ్డిల మాతృమూర్తి,రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఓ.బలరామిరెడ్డి సతీమణి అయిన స్వర్గీయ ఓ.తులశమ్మ స్మృత్యర్థం అమగంపల్లె సమీపంలోని బాలమ్మసత్రంలోని అనాథలకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి,సుబ్రమణ్యంలు మాట్లాడుతూ దిక్కూ మొక్కూ లేని అనాథలను,వృద్ధులను చేరదీసి కూడు,గూడు కల్పించి సపర్యలు చేపడుతున్న బాలమ్మ సత్రం నిర్వాహకుల సేవాతత్పరత వెలకట్టలేనిదన్నారు.తమ తల్లి జ్ఞాపకార్థం ప్రతి యేటా సామాజిక సేవాకార్యక్రమాలు చేపడుతున్న చంద్రహాసరెడ్డి,వెంకటరామిరెడ్డి లాంటి వారిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా కనిపెంచిన తల్లిదండ్రులను నడిరోడ్డున పడవేసి అనాథలుగా మారుస్తున్న కొడుకులు,కూతుళ్లు ఒక్కసారి వారి భవిష్యత్తును కూడా గుర్తెరిగి తల్లిదండ్రులను చేరదీయాలన్నారు.బాలమ్మసత్రంలోని సుమారు వంద మంది అనాథలకు ,అభాగ్యులకు అన్నదానం చేపట్టడమైనది.ఈ కార్యక్రమంలో దాతల కుటుంబసభ్యులు, ఎస్టీయు నాయకులు రవికేశవరావు, వాకా చంద్రశేఖర్, వి.వి.క్రిష్ణారెడ్డి, బి.సుబ్బారెడ్డి,కస్తూరి శ్రీనివాసులు, మూల రామక్రిష్ణారెడ్డి, సిద్దారెడ్డి, జయరామిరెడ్డి ,వెంకటసుబ్బయ్య, నారాయణరెడ్డి, జయసింహారెడ్డి,శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం, స్కూల్ ఆయాల సమస్యలపై చలో కడప కలెక్టరేట్ ఏఐటీయూసీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో బిల్లులను అలాగే స్కూల్ ఆయాలకు నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని సోమవారం కడప కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా , పిరయ్య , భోజన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేణుకమ్మ లో కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు , స్కూల్ సీపర్స్ ఆయాలకు 11వేల రూపాయలకు పెంచుతామని హామీలను యిచ్చి అధికారం రాగానే వాటి ఊసే లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయిన కూటమి ప్రభుత్వనికి కార్మికుల ఆకలి కేకలలు కనపడలేదా అని వారన్నారు. మధ్యాహ్నం భోజన , స్కూలు ఆయాల వేతనాల కోసం కార్మికుల అందరం కలిసి కలెక్టరేట్ వద్ద మన బాధ పాలక ప్రభుత్వాలకు తెలిసే విధంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం, చట్టబద్రత, డ్రెస్ కోడ్, వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్లు, వంట గదులు, ప్రతి స్కూలుకు తాగునీరు తదితర సమస్యల పైన కార్మికుల అందరం పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## వన్యప్రాణులకు హాని కలిగించే వ్యర్థాలు తొలగింపు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామం లంకమల్ల అడవుల్లో వెలిసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన పంచలింగాల గుడి, సన్నిధానం, వద్ద కార్తీక వారోత్సవాల్లో భాగంగా ఏర్పడిన అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి అటవీ ఉన్న ప్రాణులకు హాని కలిగించే వ్యర్థాలను శనివారం పూర్తిగా తొలగించారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది చంద్ర మాట్లాడుతూ ఎండోమెంట్ ఈవో మోహన్ రెడ్డి సూచనల మేరకు కార్తీక వారోత్సవాల్లో భాగంగా ఏర్పడిన అపరిశు భ్రత ప్రాంతాలను గుర్తించి వన్యప్రాణులకు ముప్పు వాటిల్లకుండా ప్లాస్టిక్ వంటి పదార్థాలు పూర్తిగా తొలగించామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి వెంకటసుబ్బారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి
### సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వి కొండారెడ్డి

ప్రజా భూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ళ డిగ్రీ కళాశాలలో యన్ యన్ యస్ విభాగం ఆధ్వర్య%శీ%లో సైబర్ నేరాలపై శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పోరుమామిళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వి కొండారెడ్డి పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.ఫేక్ యాప్స్ పట్ల, పేక్ సైట్ల పట్ల అవగాహన ఉండాలని ఫోన్ హ్యాకింగ్ ఎలా జరుగుతుందో వివరించారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాల వివరాలుగానీ, ఇతర వ్యక్తిగత సమాచారంగానీ ఇవ్వకూడదని సూచించారు. సోషియల్ మీడియాలో ఫేక్ న్యూస్ ఫార్వర్డ్ చేయవద్దని అనవసర, అభ్యంతకర, అసాంఘిక విషయాలు సోషియల్ మీడియాలో పోస్ట్ చేసి లేని సమస్యలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ సోషియల్ నెట్వర్కింగ్ నేరాల పై నేటి యువతకు అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరం అని తెలిపారు. సోషియల్ మీడి యాను విద్యార్థులు తమ ఉన్నతికి మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్ యన్ యస్ విభాగం అధికారులు కళ్యాణ్ కుమార్, మల్లి ఖార్జున, వైస్ ప్రిన్సిపాల్ యస్ ప్రకాష్ రావు, డాక్టర్ సులోచన, వై. ఈశ్వరయ్య ఇతర అధ్యాపక, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గురజాడ నవయుగ వైతాళికుడు

ప్రజాభూమి, వేంపల్లె



గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు టి. సుబ్రమణ్యం పేర్కొన్నారు. శనివారం గురజాడ 109 వ వర్ధంతిని వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న దేశభక్తి సందేశాన్ని అందించిన నిజమైన దేశభక్తుడు గురజాడ అని అన్నారు. స్త్రీ జనోద్ధరణ, సంగ సంస్కరణ, భాషోద్యమం ఈ మూడింటినీ గురజాడ నడిపించాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, చెన్నకేశవ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, మహబూబ్ బాషా, బాలం సుబ్బరాయుడు, ఆరుసేర్ల సుబ్బరాయుడు, రాజు, వినయ్, రవి, వేమయ్య, రమణ పాల్గొన్నారు.

## అంధకారంలో ఉన్న ఎస్సీ కాలనీలో వెలుగులు నింపిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి
### 3,50,000 రూపాయలు సొంత నిధులు వెచ్చించి ఎస్సీ కాలనీ విద్యుత్ బకాయిలు చెల్లించిన ఎంపి

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



సింహాద్రిపురం మండలం హిమాకుంట్ల ఎస్సీ కాలనీ లో బిల్లులు చెల్లించ లేదంటూ విద్యుత్ అధికారు లు కరెంట్ కట్ చేయడంతో రెండు రోజులు ఎస్సీ కాలనీ వాసులు అంధకారంలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చోరువ తీసుకొని ఎస్సీ కాలనీ వాసులకు కరెంటు పునరుద్ధరణ చేయాలని అధికారులతో మాట్లాడి దాదాపు మూడున్నర లక్షల విద్యుత్ బకాయిలకు సొంత డబ్బు చెల్లించారు.ఎంపీ అవినాష్ రెడ్డి విద్యుత్ బిల్లులు చెల్లించడంతో ఎస్సీ కాలనీకి విద్యుత్ కనెక్షన్లు అధికారులు పునరుద్ధరించారు. దీంతో ఎస్సీ కాలనీలో విద్యుత్ సరఫరా చేయడం తోఎస్సీ కాలనీ ప్రజలుఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిశోధనా ఆత్మక వస్తువులపై విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమిముద్దనూరు




స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశోధనాఆత్మక వస్తువులపై అవగాహన కార్యక్రమం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చిన్న తరగతి నుండి విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ అవగాహన కోసం నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ పథకంలో భాగంగా శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ సంబంధిత డ్రగ్స్ న్,ల్యాబ్, ప్రసూతి సంబంధిత కేంద్రంలోని పరికరాలపై సంబంధిత వైద్య సిబ్బంది విద్యార్థులకుఅవగాహన కల్పించారుఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయుడు సాంబశివుడు, పాఠశాల ఒకేషనల్ ట్రైన్ వర్కర్ రాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా స్మగ్గర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి
### రేషన్ షాపులపై నిఘా పెంచాలి : ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి


ప్రజాభూమి, పులివెందుల



ప్రజలకు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడుతోందని, ఇది కొంత మంది అక్రమార్కులకు కోట్ల రూపాయలను సంపాదించే ఆదాయ వనరుగా మారిందని, రేషన్ అక్రమ రవాణా స్మగ్గర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య మంత్రి కి లేఖ ద్వారా తెలియజేశారు. రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 57 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని,. వీరిలో నిజమైన పేదలున్నారు ప్రభుత్వ బియ్యం కోసం ఎదురుచేసే వారున్నారు. అలాగే బియ్యం తో అవసరం లేకుండా ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాల కోసం రేషన్ కార్డులు పొందిన వారు వున్నారని, ఇలాంటి వారు లక్షల మంది రేషన్ బియ్యం తినడం లేదన్నారు . ఇలాంటి వారిని గుర్తించి డీలర్లు వీరితో మాట్లాడు కొని వీరికి కేజి 10 నుంచి 20 రూపాయలు లెక్కన స్మగ్లర్లు ప్రతి మండలంలో తమ ఏజెంట్లను నియ మించుకొని బియ్యాన్ని సమీకరించుకొని వాహనా ల ద్వారా సమీపంలో ఏర్పరచుకున్న గోడౌన్ కు చేరుస్తున్నారు.సరకు అంతా జమ అయిన తరువా త లారీల ద్వారా తాము అనుకున్న ప్రాంతానికి చేరుస్తున్నారు. ఇది వందల కోట్ల వ్యాపారం, ప్రతి నియోజక వర్గంలో వ్యాపారులు స్మగ్లర్లనుతయారు చేశారు.ప్రతి నియోజక వర్గంలో బియ్యం అక్రమ రవాణా ద్వారా ప్రతి నెల 50 నుంచి 60 లక్షలు సంపాదిస్తున్నారు. ఇది నాలుగు స్టేజిలలో జరుగుతున్నది. రాష్ట్రంలో ప్రతి నెల 100 కోట్లు అక్రమార్కుల జేబుల్లోకి వెలుతుంది. రాష్ట్రంలో రేషన్ కార్డుల విషయం పునఃపరిశీలన చేయాలి నిజంగా బియ్యం కోసం రేషన్ కార్డులు వున్న వారు ఎందరు ప్రభుత్వ ఇతర ప్రయోజనాల కోసం రేషన్ కార్డులు వున్న వారు ఎందరు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ మంజూరు చేయడం పై పరిశీలించాలి.రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతున్నప్పుడు, పేదరికం తగ్గాలి కానీ ప్రతి ఏడాది రేషన్ కార్డులు ఎందుకు పెరుగుతున్నాయో పరిశీలించాలి.స్మగ్లర్లపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడంతో పాటు దొరికిన వాహనాలు తిరిగి దాని విధంగా చట్టం రూపొందించాలి.ఈ మధ్య కాలంలో ప్రతి దినం చర్చనీయాంశంగా మారిన రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాల ని, ఈ విషయం సమగ్ర చర్చ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన లేఖ ద్వారాముఖ్యమంత్రి కి తెలియజేశారు.

## పెన్షన్, ప్రతి ఇంటికి భరోసా
### - రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడు కే సాధ్యం
### - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం శనివారం నాడు వేకువ జామునే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ ఆధ్వర్యంలో అర్హులైన పెన్షన్ దారులకు వారి గృహానికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఓబినేని సుబ్బమ్మ మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుకే సాధ్యపడు తుందని రాష్ట్రంలో అమరావతి అభివృద్ధిలో పరుగులు పెడుతుందని గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానులు అని చెప్పి ప్రాంతాలవారిగా చిచ్చు పెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని ప్రజలు అందరూ గమనించారని గడచిన ఎన్నికల్లో 11 సీట్లగా పరిమితమై ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని అయినా ఎన్ డి ఏ ప్రభుత్వంపై బురద చల్లడం వైకాపా నాయకులకు తగదని సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసాలకే ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేదల గృహ నిర్మాణాలకు ఉచిత ఇసుక అందించడం, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే మహిళల మన్ననలు పొందారని ప్రతినెల ఒకటవ తారీఖు ఆదివారం వస్తే ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఒక బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులచే పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వరయ్య, బాల మునయ్య, పంచాయతీ సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు లైసెన్సు తప్పనిసరి కలిగి వుండాలి
### - ఎస్సై తిరుపాల్ నాయక్



ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు హనుమాన్ జంక్షన్ సర్కిల్, తదితర ప్రాంతాలలో వాహనాలను సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం లో వెళ్ళేటప్పుడు రికార్డులు తమ వద్ద వుంచుకోవలని సూచించారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, కానిస్టేబుల్ నజీర్ అహమ్మద్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో భోజనం నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**విద్యార్థులకు పెట్టే భోజనం నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దు**



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శనివారంఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగారాష్ట్ర ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా లేదా అని ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు చేసిన వంటలను స్వయంగా ఆయన రుచి చూశారు.విద్యార్థులకు వడ్డించే భోజనంలో నాణ్యతలో ఎటువంటి రాజీ పడొద్దని ఉపాధ్యా యులను హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థులకు వడ్డించే భోజనం డబ్బులు కూడా పెంచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మండల పూజ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందల పట్టణంలో మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం దగ్గర డిసెంబర్ 2వ తేదీన జరగబోయే అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం ఏర్పాట్ల పనులను శనివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2న జరగబోయే అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయన్నారు. రెండో తేదీ జరగబోయే మండల పూజకు నియోజ కవర్గంలోని అయ్యప్ప స్వామి భక్తులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కన్నె స్వాములు కూడా కలశం చెంబులుతో పాల్గొన్నారు. మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న పనుల గురించిఅడిగి తెలుసు కున్నారు. అయ్యప్ప స్వామి భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు పూర్తి చేయాలని నిర్వహణకు ఆయన తెలిపారు.



## నేమకల్లు హెలీప్యాడ్ లో సీఎంకు అనంతపురం ఎంపీ అంబికా ఘన స్వాగతం



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నేమకల్లు హెలీప్యాడ్ లో మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు సీఎంకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు మెమెంటోను అందజేసిన ఎమ్ఎల్ఏ జేసీ అష్మిత్ రెడ్డి



ప్రజాభూమి, తాడిపత్రి:

అనంతపురం జిల్లాలో శనివారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి తాడిపత్రి శాసన సభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి స్వాగతం పలికారు. రాయదుర్గం నియోజక వర్గంలోని నేమకల్లులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి కలిసి మెమెంటోను అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలు, అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.

## పుట్లూరు శాఖ గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ.



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు శాఖ గ్రంథాలయంను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి %ా%.రమ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రంథాలయం నకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించడమైనది. ఈ పరిశీలనలో భాగంగా రికార్డులు చూసి సంతృప్తి వ్యక్తి పరిచారు. పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు రావలసిన సెస్ బకాయలను జమ చేపించవలసినదిగా గ్రంథాలయ అధికారికి ఆదేశించడమైనది .గ్రంథాలయం నందు పుస్తకాలు అందుబాటులో ఉన్నవి, కావున విద్యార్థిని విద్యార్థులు వీటిని వినియోగించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్ .జయరాములు పాల్గొన్నారు.

## కస్తూర్బా కాలనీ భూకబ్జాలు తేల్చండి

### - సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్



ప్రజాభూమి, ముదిగుబ్బ

మండల కేంద్రంలోని కస్తూరిబాయ్ కాలనీలో కోట్ల రూపాయలు విలువగల ప్రభుత్వ స్థలాలు కబ్జా అయ్యాయని వాటిని కాపాడాలంటూ శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, కోఆప్షన్ తోపాటు సభ్యులు డిమాండ్ చేశారు. సమావేశానికి ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అధ్యక్షత వహించారు. హాజరైన పలు శాఖల అధికారులు వారి పరిధిలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజాఉయోగాల గూర్చి వివరించారు. మొదట గత సమావేశాల్లో అడిగిన వాటిని ఏమేరకు పనులు చేపట్టారో చెప్పాలని అధికారులను నిలదీశారు. మూడు మాసాలకోసారి జరిగే సమావేశానికి సంబంధిత అధికారులు రాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపుతున్నారని దీంతో సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. ఈ మాత్రానికి తామందరము ఎందుకు హాజరు కావాలని ఎంపీపీ, ఈవోఆర్డిని సభ్యులు అడిగారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు.అదేవిధంగా సంకేపల్లి, ఎన్ఎస్పి కొట్టాల, ఎనుములవారిపల్లి, మలకవేమల, ముక్తాపురం తదితర గ్రామాల్లో విద్యుత్తు నీటి సరఫరాలపై సమస్యలు ఏకరు పెట్టారు. మండలంలో భూసర్వే లో భాగంగా చాలామంది రైతులకు ఆన్లైన్లో భూమి తగ్గిపోయిందని మరికొందరికి భూమి లేకున్నా ఆన్లైన్లో పెరిగిందని వీటిపై పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేదని సభ్యులు రెవెన్యూ అధికారుల పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యు ఆర్ డి దివాకర్, మండల విద్యాధికారి రమణప్ప, మండల వ్యవసాయాధికారి లక్ష్మీనరసింహులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయాలి

### - ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉపాధ్యా యులు విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి సూచిం చారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎఫ్.ఎల్. ఎన్. మూడవ విడత శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. బిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఒకటి, రెండు తరగతులు బోధించు సత్యసాయి జిల్లాలోని ఉపాధ్యాయులకు మూడవ విడత శిక్షణ నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఉపవిద్యా శాఖ అధికారి రంగస్వామి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఒకటి, రెండు తరగతులు విద్యార్థుల గణితం, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో శ్రద్ధగా బోధించాలని, విద్యార్థుల స్థాయికి దిగి బోధించాలని విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, అంజనేయులు నాయక్, శేషాచలం, ఆర్పీలు శివయ్య శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "అనంత"లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము









జిల్లాలోని బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేమకల్లు హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు నేమకల్లు హెలీప్యాడ్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర మంత్రులు, స్థానిక ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రజాప్రతి నిధులు, తెలుగుదేశం పార్టీ ముఖ్యులు, ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర ఆర్థిక, ప్రణా ళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత– జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బికే.పార్థసారథి, రాష్ట్ర సెర్ప్ సీఈవో వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ విన్నూత్న, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ.అస్మిత్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, పుట్టపర్తి శాసనసభ్యులు సింధూర రెడ్డి, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మాజీ జెడ్పీ ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## హెచ్ఐవి బాధితులకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురంటౌన్




హెచ్ఐవి బాధితులకు మద్దతుగా, ఎయిడ్స్ తో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కోసం శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ విభాగం, చైతన్య సంస్థ సంయుక్తంగా ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎయిడ్స్ బారిన పడిన బాధితులు ఆత్మస్థైర్యంతో జీవనం సాగించాలన్నారు. విచ్చలవిడి శృంగారం కారణంగా ఎయిడ్స్ బారిన పడుతుంటారని, దానిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. సరైన ఆరోగ్య సూత్రాలను పాటించి పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా సాధారణ ఆరోగ్యవంతుల తరహాలోనే ఎయిడ్స్ బాధితులు కూడా జీవించవచ్చని తెలిపారు. ఈ ర్యాలీ లో చైతన్య స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి,ఐసీటీసీ కౌన్సిలర్లు విమలా కుమారి,బాబు, డి.ఎస్.ఆర్.సి. కౌన్సిలర్లు మారుతీ ప్రసాద్, లింక్ ఆర్ట్ సెంటర్ స్టాఫ్ నర్స్ పూర్ణిమ, ల్యాబ్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది నవీన్ కుమార్,సుజనా, శిల్పకళ,లక్ష్మి, నాగరాజు చైతన్య సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

### యన్.యస్.పి.ఆర్. విద్యార్థుల క్యాండిల్స్ ర్యాలీ

హెచ్ఐవి బాధితులకు సంఘీభావం, మరణించిన మృతులకు శాంతి చేకూరాలని స్థానిక యన్.యస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు శనివారం సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, చైతన్య స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ జీ.వెంకటేశులు హాజరై ప్రసంగించారు. విద్యార్థి, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, హెచ్ఐవి సంక్రమించే విధానంపై అవగాహన కల్పించడంతోపాటు అప్రమత్తత ఉండాలన్నారు. కొవ్వొత్తులు చేతబట్టి మౌనం పాటించిన అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.యశోదా దేవి, డా.శ్రీధర్, డా.సరస్వతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రంగనాయకులు, రెడ్ రిబ్బన్ క్లబ్ ఇన్చార్జ్ అమరేష్, చైతన్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## తెదేపా ప్రభుత్వంలో ప్రగతి పథంలో గ్రామాలు

- నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు కూడా వేయలేని చేతగాని నేత ప్రకాష్ రెడ్డి
-త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తాం
-పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
-రాప్తాడులో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ
-జిల్లాలో తొలి గోకులం షెడ్డు పూర్తి చేసింది రాప్తాడులోనే... పరిటాల సునీత





ప్రజాభూమి, రాప్తాడు:

తెదేపా ప్రభుత్వంలో ప్రగతి పథంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ,నియోజకవర్గ కేంద్రంలో కనీసం రోడ్డు వేయించలేని చేతగాని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అని ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. శనివారం మండల కేంద్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా గ్రామస్తులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ... వారి స్పందనను తెలుసుకున్నారు. అలాగే రాప్తాడు మండల కేంద్రంలో ఇటీవల మంజూరు చేసిన గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి కావడంతో వాటిని ఎమ్మెల్యే సునీత స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ పింఛన్లు తీసుకుంటున్న ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. గతంలో 500 రూపాయలు ఉన్న పింఛన్ ను వేగంగా 4000 రూపాయలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. వికలాంగు లకు 6వేలు శాశ్వత వికలత్వం ఉన్నవారికి 15 వేల రూపాయల పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున పింఛన్లు తొలగించారని, అలాగే రేషన్ కార్డులు కూడా తీసివేశారన్నారు. వీటన్నింటిని త్వరలోనే తిరిగి మంజూరు చేస్తామన్నారు. పింఛన్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా పింఛన్లు రేషన్ కార్డులు అందిస్తామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత పాడి రైతుల కోసం గోకులం షెడ్లు మంజూరు చేశారని... వీటిని రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టినట్లు వివరించారు. జిల్లాలోని తొలి గోకులం షెడ్ పూర్తి చేసింది రాప్తాడు మండల కేంద్రంలోనేనని అన్నారు. వచ్చే నెలలో మొత్తం అన్ని పూర్తి చేసి.. రికార్డు స్థాయిలో గోకులం షెడ్లు ప్రారంభించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో కనీసం ఒక రోడ్డు వేయకుండా, ఒక అభివృద్ధి పని చేయకుండా పాలన సాగించారని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి , తాసిల్దార్ విజయకుమారి , సర్పంచ్ సాకే తిరుపాల్ , మండల కన్వీనర్ పంప కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు ,మాజీ కన్వీనర్ నారాయణస్వామి , గోనుపట్ల శ్రీనివాసులు ,సాకే జయరాముడు ,గంగలకుంట రమణ, ఇంద్ర శేఖర్ ,గంగలకుంట కిష్ట ,మరోరు గోపాల్ ,గుజ్జల నారాయణస్వామి, నంబూరు వెంకటరమణ ,సర్పంచ్ సీనయ్య, ఎంపీటీసీ జాఫర్ ,రవి ,సర్పంచ్ ఉజ్జినప్ప , చితకొండ బీరన్న , జూటూరు రామకృష్ణ , దండు నరేంద్ర, తలారి శివయ్య ,గాలి లక్ష్మీనారాయణ ,రామునే పల్లి రాము, ఉప్పర శ్రీనివాసులు ,సాకే అనిల్ ఉపాధి హామీ సిబ్బంది తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

### సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం

ప్రజా భూమి ,లేపాక్షి:



నేటి ఆధునిక సమాజంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప, విశ్రాంత మండల విద్యాధికారి శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో విభూతి పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఉద్యోగ విరమణ సందర్భంగా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంఈవోలు మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజాన్ని అభివృద్ధి పరచడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను దేశ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు. పేద విద్యార్థులు గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని, వారిని చక్కగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కూడా వారిదేనన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ఏ ఉపాధ్యాయుడు విద్యార్థులను ఆకర్షించే విధంగా చక్కని విద్యను బోధించగలడో అట్టి వారిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా జీవితాంతం గుర్తించుకోగలుగుతారన్నారు. ఈ కోవకు చెందిన ఉపాధ్యాయురాలు రాజేశ్వరి అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సురేష్ బాబు, ఇస్మాయిల్ ఖాన్, హిదయతుల్లా ఖాన్, వంశీకృష్ణ, రమణ కుమార్, ఉపాధ్యాయులు కరణం స్వప్న, కరణం శ్రీ సుధ, వీణ, పద్మావతి, ఈశ్వరమ్మ, శోభలతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెదేపా ప్రభుత్వంలో గ్రామ గ్రామాన సిసి రోడ్డు నిర్మాణాలు

### - తెదేపా నాయకులు నంబూరి రమణ

ప్రజాభూమి, రాప్తాడు:

తెదేపా ప్రభుత్వంలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెదేపా నాయకులు నంబూరి రమణ అన్నారు . శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్డు పనులను తెదేపా నాయకులు ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాలను అభి వృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో సిసి రోడ్ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నాయని , ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని గ్రామాల్లో రైతులకు గోకులం షెడ్ల నిర్మాణాలు, పండ్ల తోటలు పెంపకాలు జరుగుతున్నాయన్నారు ఎంపీడీవో కార్యా లయ ఆవరణంలో10 లక్షలతో సిసి రోడ్డు నిర్మిం చామని, ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తు న్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీనయ్య, ఎంపీటీసీ జాఫర్ ,పామేలనారాయణస్వామి,ఏపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677